హేతువాది వ్యాసవాణి -

నగరాల చరిత్రలు

మేడూరి సత్యనారాయణ

HEMA PUBLICATIONS

RADICAL HUMANIST CENTRE

INKOLLU - 523 167.

A.P. INDIA.

Hetuvadi Vyasavani -

Nagarala Charithralu

by : Meduri Satyanarayana

తొలి ముద్రణ : 2025

వెల : **రూ. 60/-**

వ్యాపారాలకు :-

మేడూరి సత్యనారాయణ

రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్,

ఇంకొల్లు–523 167.

సెల్ : **98499 35117**

టైప్ సెట్టింగ్ : **వి. సరోజిని (డి.టి.పి.) - చీరాల** సెల్ : 92905 92321

ముద్రణ : రుద్ర ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ, 6461429

ప్రచురణ : **హేమా పబ్లికేషన్స్,**
రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్,
ఇంకొల్లు – 523 167.

ముందుమాట

విద్యార్థి దశ నుంచి నాకు మానవజాతి చరిత్ర మీద ఆసక్తి కలిగింది. 1978–80 సంవత్సరాల్లో నేను మీరట్ కాలేజి, మీరట్‌లో యం.యస్సీ. చదువుతున్న రోజుల్లో మిత్రులతో కలసి మీరట్‌లోని పేరుపడ్డ పుస్తకాల షాపులకు వెళ్ళేవాడిని. మిత్రులు పుస్తకాలు కొనుక్కుంటూ ఉంటే నేను భారతదేశ చరిత్ర పుస్తకం తీసి సింధూ లోయ నాగరికతను గురించి చదువుకునేవాడిని. అలా రెండు మూడుసార్లు జరిగాక పుస్తకాల షాపు యజమాని, "మేడూరికి చరిత్ర అంటే చాలా ఇష్టం. ప్రతిసారి ఆ చరిత్ర పుస్తకాన్ని తీసి చదువుకుంటున్నాడు" అన్నాడు.

రెండవ సంవత్సరంలో ఉన్నప్పుడు మా హాస్టల్‌కు బయట బజారులో అద్దె పుస్తకాల షాపు ఉండేది. ఇష్టమైన పుస్తకాలను హాస్టల్ రూముకు తెచ్చుకుని, చదివి, అద్దె చెల్లించి, వారి పుస్తకాన్ని వారికి ఇవ్వాలి. ఒకరోజు ఆ అద్దె పుస్తకాల షాపుకు వెళ్ళి, పుస్తకాలను పరిశీలించి, కులదీప్ నయ్యర్ ఆంగ్ల రచన "ఇండియా ఆఫ్టర్ నెహ్రూ" పుస్తకాన్ని రూముకు తెచ్చుకుని చదివాను. చాలా ఆసక్తిగా చదివిన పుస్తకం అది.

ఆ తర్వాత మీరట్ కాలేజిలో ఒకచోట "హిస్టరీ ఆఫ్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ రష్యా" కనపడగా, రూముకు తీసుకెళ్ళి చదివాను. అలా క్రమంగా చరిత్ర మీద నాకు ఆసక్తి పెరిగింది.

ఆ తర్వాత దింటెనపాడు చేరాక "జర్మనీలో రైతు యుద్ధం"; "పీజెంట్స్ స్ట్రగుల్ ఇన్ సౌత్ ఆఫ్రికా"; "రెడ్‌స్టార్ ఓవర్ చైనా"; "అబ్రహాం లింకన్" లాంటి చరిత్ర గ్రంథాలు చదివాను. క్రమంగా చరిత్ర మీద మరింత ఆసక్తి పెరిగింది. 1984లో ఉపాధ్యాయునిగా చేరాక పుస్తకాల షాపు సందర్శన పెరిగి పుస్తకాలు కొనడం, చదవడం ఎక్కువైంది. విజయవాడ, గుంటూరు, బాపట్ల, హైదరాబాదు, పూనె, ముంబాయి లాంటి చోట్ల నేను చాలా చరిత్ర పుస్తకాలు కొని చదవడం అలవాటైంది. మా ఇంటి గ్రంథాలయంలో ప్రస్తుతం 100 వరకు చరిత్ర గ్రంథాలు ఉన్నాయి.

వేసవి సెలవుల్లో పూనె పోయినప్పుడు, పూనా అంతా తిరిగి చూశాక, చరిత్ర ప్రసిద్ధి చెందిన పూనె చరిత్రను వ్రాయటానికి ఇంటర్నెట్‌లో వీకీ పీడియాలోని పూనె చరిత్రను చదివి, ముఖ్యమైన విషయాలను వ్రాసి, టైపు

చేసి ఫేస్‌బుక్‌లో నా ప్రొఫైల్ పోస్ట్ చేశాను. అలా పూనెలోని నా ఖాళీ సమయంలో భారతదేశంలోని మిగతా నగరాల చరిత్రలను వ్రాసి ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాను. అలా వ్రాసిన నగరాల చరిత్రలను ఈ "నగరాల చరిత్రలు" గ్రంథంలో కూర్చాను.

1810 ప్రాంతాల్లో కల్నల్ మెకంజీ దొర మద్రాసులో బ్రిటిష్ ప్రభుత్వ సర్వేయర్‌గా పనిచేస్తున్న కాలంలో గ్రామాల చరిత్రలను వ్రాసి, పంపమని గ్రామాల కరణాలకు ఆదేశాలు ఇవ్వడంతో ఆంధ్రప్రదేశ్‌లో చాలా గ్రామాల చరిత్రలను వ్రాసి, మద్రాసుకు పంపారు. అవన్నీ మద్రాసులోని ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో నిల్వ చేశారు. అవి "గ్రామాల కైఫియత్తులు"గా పేరుపడ్డాయి. ఆ గ్రంథాలయానికి సి.పి.బ్రౌన్ క్యూరేటర్‌గా ఉన్నప్పుడు ఆ కైఫియత్తులకు నకలు వ్రాయించి కడపలోని తమ ఇంటిలో నిల్వ చేశారు. ఈ కైఫియత్తులు 1812 ప్రాంతాలవి. గ్రామాల చరిత్రలను వ్రాసేవారికి ఈ కైఫియత్తులే ఆధారాలయ్యాయి.

కీ.శే. రావిపూడి వెంకటాద్రి తమ గ్రామం "నాగండ్ల" గ్రామచరిత్ర వ్రాసే క్రమంలో నన్ను కడపకు పంపి కైఫియత్తులు తెమ్మనగా వెళ్ళి తెచ్చాను. ఆనాటి నుంచి గ్రామాల చరిత్ర మీద ఆసక్తి కలిగింది.

గత సంవత్సరం 'దింటెనపాడు కథ" పేరుతో ఉన్న మా స్వగ్రామ కైఫియత్తు ఆధారంగా ప్రాచీన చరిత్రను, ఆధునిక చరిత్రను జోడించి 112 పేజీల "దింటెనపాడు గ్రామచరిత్ర"ను రచించి ది. 15-1-2024న దింటెనపాడులో నాగార్జున విశ్వ విద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు గారిచే ప్రారంభింపచేశాను.

ఇటీవల మా మామయ్య రావి పెద్దబ్బాయి మరణించగా ఆయన జ్ఞాపకార్థం వారి స్వగ్రామం, మా అమ్మమ్మ గారి ఊరు అయిన 'సొలస' చరిత్రను "సొలస గ్రామ చరిత్ర" పేరుతో రచించి, ప్రచురించి, సొలస గ్రామంలో, బంధుమిత్రుల సమక్షంలో విడుదల చేయించాను.

ఈ సందర్భంగా విశ్రాంత తెలుగు పండిట్ విద్వాన్ జ్యోతి చంద్రమౌళిగారు తమ విస్తార అనుభవంతో ఈ గ్రామాల చరిత్ర రచనకు సహకరించారు. వారికి నా కృతజ్ఞతలు.

కరోనా తెచ్చిన లాక్‌డౌన్‌లో ఖాళీగా ఉండలేక 944 పేజీల "భారత హేతువాద మానవవాద ఉద్యమ చరిత్ర"ను రెండు సంపుటాలుగా రచించి ప్రచురించగా రావిపూడి వెంకటాద్రి పరిచయం వ్రాసి అభినందించారు.

ప్రస్తుతం గత 40 సంవత్సరాలుగా ప్రత్యక్ష సంబంధంకల ఇంకొల్లు గ్రామచరిత్రను "ఇంకొల్లు చరిత్ర" పేరుతో రచించి, ది. 15-01-2025న ఇంకొల్లు గ్రామంలోని చార్వాక నగర్ ఒకటవ లైనులో ఒక బహిరంగ కార్యక్రమంలో నా రచన "ఇంకొల్లు చరిత్ర" విడుదల చేయించాను.

ఈ "నగరాల చరిత్రలు" పుస్తకంలోనే పాఠకులను అందించేందుకు, "భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర"ను, "1900-2025 మధ్య భారతదేశ చరిత్ర"ను పొందుపరుస్తున్నాను. పాఠకుల అవగాహన కొరకు ఈ రెండు వ్యాసాలను కలుపుతున్నాను.

ఆసక్తి ఉన్న పని చేయకుండా ఉండలేం. అందువల్లనే నా ఖాళీ సమయంలో రచించిన ఈ "నగరాల చరిత్రలు" పుస్తకాన్ని ప్రచురిస్తున్నాను.

నా ఈ "నగరాల చరిత్రలు" రచనతో సహకరించిన వీకీపీడియా యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

నా విరామ కాలాన్ని నా ఇష్ట ప్రకారం వాడుకునేందుకు సహకరిస్తున్న నా జీవన సహచరి, ఎన్.ఆర్. & వి.ఎస్.ఆర్. బాలికోన్నత పాఠశాల, ఇంకొల్లు ప్రధానోపాధ్యాయిని రావి నాగేశ్వరికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను.

నా రచనా వ్యాసంగానికి స్ఫూర్తి ప్రదాత రావిపూడి వెంకటాద్రి గారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గత 38 సంవత్సరాలుగా నేను వివిధ ఉద్యమ సంస్థలకు ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతల నిర్వహణలో సహకరించిన ఉద్యమ మిత్రులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

పాఠకుల్లో నా ఈ "నగరాల చరిత్రలు" గ్రంథం మానవజాతి చరిత్ర పట్ల ఆసక్తిని కలగజేస్తుందని ఆశిస్తున్నాను.

ఇంకొల్లు, **మేడూరి సత్యనారాయణ,**

ది. 09-02-2025. **అధ్యక్షులు,**

రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లు.

జ్ఞాపిక



పెంటేల రాజా

నగరాల చరిత్రలు.

పెంటేల రాజా గారిది బాపట్ల జిల్లా మార్టూరు మడలం ద్రోణాదుల గ్రామం. యవ్వనంలో గ్రామ రైతు సంఘ కార్యదర్శి గా రైతుల అభివృద్ధి కి పోరాటకార్యక్రమాల్లో భాగస్వామి.

చరిత్ర అంటే ఆసక్తితో చరిత్రను అధ్యయనం చేశారు.

రావిపూడి వెంకటాద్రి హేతువాద మానవవాద సాహిత్య అధ్యయనంతో హేతువాదిగా, మానవవాదిగా మారారు. రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ , ఇంకొల్లు లో జరిగే అధ్యయన తరగతుల్లో , మహాసభల్లో భాగస్వామి.

భావాల్లో స్పష్టత కోసం నిరంతరం ప్రయత్నిస్తూ అవగాహనను పెంచుకున్నారు.

ఇటీవల తమ "ద్రోణాదుల గ్రామ చరిత్ర" ను 200 పేజీలతో రచించి ,ప్రచురించారు. తమ గ్రామంలోనే ఆవిష్కరింప చేశారు.

నా ఈ " నగరాల చరిత్రలు" గ్రంథాన్ని పెంటేల రాజా గారికి జ్ఞాపికగా అందిస్తున్నాను.

– మేడూరి సత్యనారాయణ

ఇందులో .....

1. పూనె నగర చరిత్ర

భారతదేశంలో ఆ అధిక జనాభా గల నగరాల్లో పూనె తొమ్మిదవది. రాష్ట్ర కూటుల రాజు కృష్ణ 1 కాలంలో క్రీ.త.758–768 సంవత్సరాల మధ్య దొరికిన కాపర్ ఫలకాల్లో దీనిని "పూని విషయ"గా పేర్కొన్నారు. పాటలేశ్వర్ గుడిని అప్పుడు నిర్మించారు. యాదవుల సామ్రాజ్యం దేవగిరి రాజధానిగా సాగినప్పుడు ఈ పూనె దానిలో భాగం. ఈ సమయంలో దీనిని "పూనె కా వాడి" అనీ "పూనెవాడి" అనే వారు. క్రీ.పూ. 200లో శాతవాహన కాలానికి చెందిన కళాఖండాలు కస్బా పేట్‌లో దొరికాయి.

1317 ఢిల్లీ పాలకులైన ఖిల్జీలు యాదవులను జయించారు. పూనెను 300 సంవత్సరాలు ముస్లిం రాజులే పరిపాలించారు. ఖిల్జీలను తుగ్లక్‌లు జయించి ఢిల్లీ పాలకులయ్యారు. తుగ్లక్‌లలో దౌలతా బాదును భారత రాజధానిగా చేసిన మహమ్మద్ బిన్ తుగ్లక్ రాజధానిని మరల ఢిల్లీకి మార్చిన కాలంలో అతని గవర్నరు తిరుగుబాటు చేసి బహమనీ రాజ్యాన్ని స్థాపించాడు.

1400–1600 కాలంలో పూనెను ముస్లింలే పాలించారు. వీరి కాలంలో దీనిని "కసాబి పూనె" అనే వారు. 1300 సంవత్సరంలో నగరం చుట్టూ ప్రహరీని "బర్య అరబ్" అనే ఆయన నిర్మించాడు. నగర ప్రహరీ లోపల ముస్లింలు చేరి బ్రాహ్మణులను ప్రహరీ బయటకు పంపారు. 1600ల ప్రధమార్ధంలో పూనె మరాఠా రాజ్య పాలనలోకి వచ్చింది. భోస్లే, ఆదిల్ షాహీలు, మొఘల్‌ల మధ్య చేతులు మారింది. 1700ల ప్రధమార్ధంలో పూనె, దాని పరిసర ప్రాంతాలను పీష్వా బాలాజి విశ్వనాథ్‌కు శివాజి వారసుడు సాహు ఇచ్చారు. ఆయన కొంకణ తీరంలోని చిత్ పవన్ బ్రాహ్మడు. వారు భట్ వంశస్థులు.

1818లో బ్రిటీష్ వారు పీష్వా బాజీరావు 2 ను ఓడించినంత వరకు ఈ వంశస్థులే పరిపాలించారు. 1595–1599 మధ్య శివాజి తాత మాలోజి భోస్లేకు అహ్మద్ నగర్ సుల్తాన్ బహదూర్ నిజాం షా 2 రాజా బిరుదును ఇచ్చి, పూనె పరిసరాలను అంటే పూనె, శివనేరి, చకాన్ ప్రాంతాలను జాగీరుగా ఇచ్చాడు. నిజాం వజీర్ మాలిక్ అంబర్ సహకరించాడు.

1630–31లో బీజపూర్ సుల్తాన్ "అదిల్ షాహి" జనరల్ "మురాన్ జగ్ డియో" పూనె మీద దాడి చేసి, నగరాన్ని ప్రతీకారంతో నేలమట్టం చేశాడు.

మాలోజి కొడుకు షాహాజి అదిల్ షాహి కిందకు చేరి, పూనెను తిరిగి తమ వంశానికి జాగీరుగా పొందాడు. ఆయన పూనే అధికారిగా దడోజి కొండ దేవ్‌ను నియమించాడు. దాడోజి పూనెను పునర్నిర్మించి ప్రముఖ కుటుంబాలను ఆహ్వానించాడు. షాహీజి తన భార్య జిజియా భాయి, తన కుమారుడు శివాజిలకు నివాసంగా పూనెను ఎన్నుకున్నారు. 1640లో లాల్ మహల్ పూర్తయింది. జిజియా భాయి కస్బా గణపతి గుడిని కట్టించిందంటారు. ఆ గణేష్ విగ్రహం గ్రామ దేవతగా భావించారు పూనె వాసులు.

శివాజి రాజై, చక్రవర్తి అయినప్పటికీ ఆయన రాజ్ గడ్, రాయ్ గడ్‌ల నుంచే తన సామ్రాజ్యాన్ని పరిపాలించాడు. పూనె నుండి అవి రోడ్డు మార్గాన 170 కి.మీ. దూరాన ఉన్నాయి. మొగల్ జనరల్ షాయిస్తా ఖాన్, ఔరంగజేబులు పూనెను అభివృద్ధి చేశారు.

1714–1818 వరకు పీష్వాలు మరాఠా సామ్రాజ్యాన్ని పరిపాలించారు. 1714–1720 వరకు బాలాజి విశ్వనాధ్ పాలించాడు. 1720 లో ఆయన కొడుకు బాజీరావు 1 అధికారానికి వచ్చాడు. 1728 లో బాజీరావు 1 పాలన కేంద్రాన్ని సస్వాడ్ నుంచి పూనెకు మార్చాడు. కసబ్‌గా ఉన్న పూనెను పెద్ద నగరంగా మార్చాడు. పూనె మరాఠా సామ్రాజ్య రాజధానిగా మారింది. అప్పటికే ఆరు పేట్‌లు ఉన్నాయి. అవి కసబ్, శనివార్ పేట్, రవి వార్ పేట్, సోమ వార్ పేట్, మంగళ్ వార్ పేట్, బుధ్ వార్ పేట్‌లు. బాజీరావు 1 శనివార్ పేట్ కోటను నిర్మించాడు. మూతా నదికి తూర్పున ఈ కోట నిర్మాణం 1730కి పూర్తయింది. పూనె ఆర్థిక రాజధాని కూడా అయింది. 150 మంది బ్యాంకర్లు, షావకార్లు పూనెలో ఉండేవారు. వారందరూ చిత్పవన్ బ్రాహ్మలే. ఈ బాలాజి బాజీ రావు 1 నాయకత్వంలో మరాఠా సామ్రాజ్యం విస్తరించింది. ఆయననే నానా సాహెబ్ అనే వారు.

1761లో బాజీరావుకు, బ్రిటీష్ వారికి మధ్య జరిగిన పానిపట్ యుద్ధంలో బాజీ రావు 1 ప్రభావం తగ్గింది. ఆ కాలంలో హైదరాబాదు నిజాం పూనెను లూటీ చేశాడు. ఆ తర్వాత పీష్వా మాధవరావు 1 కాలంలో తిరిగి కోలుకున్నది.

పీష్వాల కుటుంబంలో తగువులు మొదలయ్యాయి. రఘునాధరావు వీటిల్లో ఎక్కువ పాత్ర వహించాడు. ఈ రఘునాధరావు నానా సాహెబ్‌కు చిన్న తమ్ముడు. మాధవరావు 1. నారాయణరావులను తొలగించాలని రఘునాధరావు

చూశాడు. రఘునాధరావు భార్య నారాయణరావును సిపాయిలతో చంపించింది. 1775 నుండి నారాయణరావు కొడుకు మాధవరావు 2 ని రీజెన్సీగా ఉంచి నడిపాడు. నానా ఫడ్నవీస్ సలహా ప్రకారం నడిపాడు.

తర్వాత శతాబ్దం చివర వరకు చిత్పవన్ బ్రాహ్మణులే మిలిటరీ కమాండర్లు, అధికారులు, బ్యాంకర్లు. రక్త సంబంధాలతో వారంతా అల్లుకు పోయారు.

1772 లో నానా సాహెబ్ కాలంలో భూగర్భ మురికి కాలవల నిర్మాణం జరిగి మూతా నదిలోకి మురుగు నీరు చేరే ఏర్పాటు చేశారు. పార్వతి హిల్‌ను ఆయన నిర్మించాడు. కట్రాజ్ సరస్సును నిర్మించాడు. సదాశివపేట్, నారాయణ్ పేట్, రాస్తా పేట్, నానా పేట్‌లను ఆయన నిర్మించాడు.

1790 లో పూనె జనాభా 6 లక్షలు ఉండేది. 250 గుళ్ళు, 164 సంస్కృత పాఠశాలలు బ్రాహ్మల కొరకు ఉండేవి. బ్రిటీష్ పాలన మొదలైనప్పుడు జనాభా ఒక లక్ష మాత్రమే ఉండేది. 1851 లో జనాభా 70000లకు తగ్గింది. 1864లో 80000లు, 1872లో 90000లు, 1881లో లక్షకు జనాభా పెరిగింది. 1881 లో గ్రేటర్ పూనె జనాభా 144000లు. 1931లో 250000లు కు పెరిగింది. 1890లో బుబోనిక్ ప్లేగు వ్యాధి వల్ల జనాభా తగ్గింది. వాక్సినేషన్ రావడంతో జనాభా పెరిగింది. 1858 లో పూనె మున్సిపాలిటిగా మారింది. పట్టణ జనాభాలో 20% మంది మహారాష్ట్ర బ్రాహ్మలు ఉండేవారు. 1870లో మహాత్మా జ్యోతిభా పూలె మున్సిపల్ కౌన్సిల్‌లో సభ్యునిగా నియమితులయ్యారు.

పూనెలో పేపర్ మిల్లు, మెటల్ ఫోర్జ వర్క్స్, కాటన్ మిల్, 1869లో ఆయుధ ఫ్యాక్టరీ, ప్రింటింగ్, వీవింగ్ ఫ్యాక్టరీలు, వజ్రాలు నగల వ్యాపారం, బీడి తయారు, లెధర్ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్‌లు, బ్రిటీషు కాలం చివరకు మూవీ మేకింగ్, విజిటబుల్ మార్కెట్‌లు వచ్చాయి.

బ్రిటీషు వారి కాలంలో బొంబాయి నుంచి పూనెకు సరుకుల రవాణా 4–5 వారాలు పట్టేది. మిలటరీ రోడ్డు నిర్మాణం అయిన తర్వాత 4–5 రోజుల్లో సరకుల రవాణా వీలయింది. 1858లలో బొంబాయి నుంచి రైలు మార్గం నిర్మాణం జరిగి రవాణా సమయం గంటలలోకి వచ్చింది. 1871లో రాయచూరు వరకు రైలు మార్గం వచ్చి, మద్రాసు మార్గంలో కలిసింది.

1886లో పూనె మిరేజ్ రైలు మార్గం రావడంతో పూనె రైల్వే జంక్షన్ అయింది. 1920లో బొంబాయి, పూనెల మధ్య విద్యుద్ధీకరణ పూర్తయింది.

1941లో బస్ సర్వీసు మొదలైంది. టాంగాలు పోయి ఆటోలు వచ్చాయి. 1930 ప్రాంతంలో సైకిళ్ళ మీద నగరంలో ప్రయాణాలు ఎక్కువ.

1858 టెలిగ్రాఫ్ సౌకర్యం వచ్చింది. 1890లో రెండు లక్షల రూపాయిలతో వాటర్ ఫిల్టర్లు వచ్చాయి.

సైనికులు, వారి బంధువుల కోసం ది బిషప్ స్కూలు, హచిన్ సన్ హైస్కూలు, సెయింట్ మేరీ స్కూలు, సెయింట్ విన్సెంట్ స్కూలు 1800లలో వచ్చాయి. 1820లో హిందూ కాలేజి వచ్చి సంస్కృతం మాత్రమే నేర్పారు. 1840లలో పూనా కాలేజి వచ్చింది. బాల గంగాధర్ తిలక్ దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించి, న్యూ ఇంగ్లీషు స్కూలును పెట్టి దానిని ఫెర్గ్యూసన్ కాలేజిగా అభివృద్ధి చేశారు. జ్యోతిభా పూలే, సావిత్రి భాయి పూలే దంపతులు 1848లో బాలికల పాఠశాలను స్థాపించారు. 1844లో మరాఠి వార్తాపత్రిక "మిత్రోదయ" మొదలైంది. 1849లో "జ్ఞాన ప్రకాష్" పత్రిక ఆరంభం. ఇవి సెక్యులర్ భావాలను ప్రచారం చేశాయి. తిలక్, అగార్కర "మరాఠా" పత్రికను స్థాపించారు. "దీనబంధు" పత్రిక పూలే భావాల నేపథ్యంలో మొదలైంది. బ్రిటీషు వారు పూనా ఇంజినీరింగ్ కాలేజిని స్థాపించారు. 1885లో యం.జి.రనడే, ఆర్.జి.బండార్కర్ బాలికల పాఠశాలను స్థాపించారు. 1890లో ఇంపీరియల్ బ్యాక్టీరియోలాజికల్ ల్యాబ్‌ను స్థాపించారు.

1897లో బబోనిక్ ప్లేగు వ్యాధి వచ్చింది. బాల గంగాధర్ తిలక్ "కేసరి" పత్రికను స్థాపించాడు. 1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ స్థాపనకు ముందు 1875-76లో పూనాలో పూనా సార్వజనిక సభ, ప్రార్థనా సమాజ్, ఆర్య మహిళా సమాజ్, పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ ఏర్పాటయ్యాయి. బాలగంగాధర్ తిలక్, గోపాల కృష్ణ గోఖలే ఇద్దరూ పూనాలోని ఫెర్గ్యూసన్ కాలేజిలో లెక్చరర్లుగా పని చేశారు. పూలె, రనడే, తారబాయి షిండే, పండిట్ రమాబాయి, కేశవ్ జిడే సంస్కరణ ఉద్యమాలు నడిపారు.

1892 లో హిందూ యువకులు గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారు. తిలక్ గణేశ్ చతుర్థిని జాతీయ ఉత్సవంగా మలచాడు. 1800లలో 100 గణేశ్ విగ్రహాలు ఉంటే బ్రిటిష్ పాలన చివరకు 300 విగ్రహాలు ఉన్నాయి.

యం.యన్.రాయ్ సహచరుడు జి.డి.పరీఖ్ ఫెర్గ్యూసన్ కాలేజిలో చదివాడు. యం.యన్.రాయ్ పలు మార్లు పూనాలో ఉపన్యసించాడు. ఆయనకుసహచరులు ఉండే వారు.

1950లలో మహారాష్ట్ర మారాఠా వారికే అనే ఉద్యమాన్ని నడపిన సంయుక్త రాష్ట్ర సమితి ఏర్పడి ఎన్నికల్లో మరాఠీ ప్రాంతాల్లో గెలిచింది. ఈ నాయకులు పూనా వారే. 1960లో మహారాష్ట్ర రాష్ట్ర ఏర్పాటు జరిగింది. 1968లో 6 లక్షలకు పూనా జనాభా పెరిగింది. 1976కు 15 లక్షలకు, 1966లో 25 లక్షలకు జనాభా పెరిగింది. 1967లో పూనె చించివాడ మున్సిపాలిటిలో పింప్రి కలసింది. హడప్సర, భూసరి, పింప్రీలను ఇండస్ట్రియల్ ఏరియాలుగా నిర్ణయించారు.

1854లో హిందూ స్థాన్ యాంటీబయాటిక్స్, 1961లో టెల్కో (టాటా మోటార్స్), ఆటోమొబైల్స్, 1970లకి టెల్కో, బజాజ్, కైనటిక్, ధనా ఫోర్జ్, అట్లాస్, శాండ్విక్, ధెర్మసక్స్ కంపెనీలు వచ్చాయి. మద్రాసుతో పారిశ్రామికంగా పోటీ పడింది. 1991 నుండి గ్లోబలైజేషన్‌తో ఐటి పరిశ్రమలు పెరిగాయి. 2005 లో మద్రాసు, బొంబాయిలను అధిగమించి 2 లక్షల ఐటి ఉద్యోగాలు వచ్చాయి. 2008లో జెనరల్ మోటార్స్, వాట్సవాగన్‌లు వచ్చాయి.

1998లో ఆరు లైన్ల ఎక్స్‌ప్రెస్ వే బొంబాయి పూనెల మధ్య నిర్మాణం మొదలైంది. 2004–05లో 165 మంది రోజుకు విమాన ప్రయాణికులు ఉంటే, 2005–06లో 250కి, 2006–07లో 4300కి, 2010–11లో 8000 లకి ప్రయాణికుల సంఖ్య పెరిగింది. పూనా ఐటి పరిశ్రమల సంఖ్య పెరిగింది. పూనా ఐటి పరిశ్రమలకు కేంద్రబిందువైంది. మహారాష్ట్రలో బొంబాయి తర్వాత పెద్ద నగరమైంది.

పూనాలో మహాత్మా జ్యోతిబా పూలే మ్యూజియంగా ఆయన ఇంటిని మార్చారు. రైల్వే స్టేషన్ దగ్గరలో అంబేద్కర్ మ్యూజియం నెలకొల్పారు. రాజా కేల్కర్ మ్యూజియం ఏర్పాటు చేశారు. భారతం మీద పరిశోధనల కొరకు బండార్కర్ ఇన్స్టిట్యూట్‌ను నెలకొల్పారు. గాంధీని నిర్బంధించిన అగాఖాన్ ప్యాలెస్ మ్యూజియం అయింది.

పూనా నుండి నాశిక్ వరకు హేవే ఉంది. పూనా నుంచి అహ్మద్ నగర్ మీదుగా అజంతా, ఎల్లోరా గుహలను చూడడానికి ఔరంగాబాదు వెళ్ళేందుకు రవాణా సదుపాయాలు ఉన్నాయి. పూనానుంచి కారులోనే శివాజి కోటలు సింహగడ్, రాయ్ గడ్, జింజిలను, కృష్ణానది ప్రారంభమయ్యే మహాబలేశ్వర్ చూడవచ్చు. పూనా నుంచి ముంబాయికి నిత్యం షేర్ కార్లు లోనావాలా మీదుగా తిరుగుతుంటాయి.

2. హైదరాబాదు చరిత్ర

క్రీ.పూ. 500 సంవత్సరంలో ఇనుప యుగ ఆనవాళ్ళు ఉన్నట్లు హైదరాబాదు ప్రాంతంలోని తవ్వకాల్లో ఆధారాలు దొరికాయి. క్రీ.పూ. 3వ శతాబ్దంలో ఈ ప్రాంతం మౌర్యుల పాలనలో ఉండేది. క్రీ.పూ. 232లో అశోకుడి మరణానంతరం శాతవాహనులు స్వతంత్రాన్ని ప్రకటించుకున్న తర్వాత వారి సామ్రాజ్యంలో భాగమైంది. వీరి రాజధాని తెలంగాణలోని కోటిలింగాల. వీరికి జున్నార్, పైఠాన్‌లు అధికార కేంద్రాలు.

శాతవాహనుల అనంతరం క్రీ.శ. 210లో ఇక్ష్వాకుల సామ్రాజ్యంలో భాగమైంది. వీరి రాజధాని నాగార్జున కొండ. కళ్యాణి చాళుక్యులు ఏలిన తర్వాత కాకతీయ సామ్రాజ్యంలో భాగమైంది. వీరి రాజధాని ఓరుగల్లు. గోల్కొండ ఖిల్లాను కాకతీయులు నిర్మించారు. కొండపల్లి కోట నమూనాలో నిర్మించారు. 390 అడుగుల ఎత్తులో ఉన్న గ్రానైట్ కొండ మీద నిర్మించారు. ఈ గోల్కొండను కాకతీయ చక్రవర్తిని రుద్రమదేవి, అనంతరం ప్రతాప రుద్రుడు అభివృద్ధి చేశారు.

1321లో వరంగల్ మహమ్మద్ బిన్ తుగ్లక్ వశమైంది. గోల్కొండ ముసునూరు నాయకుల పాలన కిందకు వచ్చింది. 1364లో ముసునూరు నాయకులు ఒక ఒప్పందంలో భాగంగా గోల్కొండను బహమనీ సుల్తాను పాలన కిందకు వదిలారు. 15వ శతాబ్దం మధ్య వరకు బహమనీల పాలన కిందనే ఉంది.

1487–1543 మధ్యలో కులీ కుతబ్ ముల్క్ తెలంగాణ గవర్నరుగా నియమించబడ్డాడు. 1518లో బహమనీ సామ్రాజ్యం అహ్మద్ నగర్, బేలార్, బీదర్, బీజపూర్, గోల్కొండ రాజ్యాలుగా చీలింది. కులీ సుల్తాన్ స్వతంత్ర రాజయ్యాడు.

1538లో కులీ సుల్తాన్ స్వాతంత్ర్యం ప్రకటించుకుని కుతుబ్ షాహి వంశ పాలనను ఆరంభించాడు. 62 సంవత్సరాల పాటు మట్టికోటను ముగ్గురు కుతుబ్ షాహిలు అభివృద్ధి చేసి, ఇప్పటి గోల్కొండను నిర్మించారు. దీని పరిధి 5 కిలో మీటర్లు. 1563లో ఇబ్రహిం కులీ కుతుబ్ షా హుస్సేన్ సాగర్‌ను నిర్మించాడు. గోల్కొండలో కలరా వ్యాపించింది. గోల్కొండలో నీటి సరఫరా చాలక ఈ పని చేశాడు. పురానా ఫూల్‌ను నిర్మించాడు. గోల్కొండకు

హైదరాబాదుకు రాకపోకలు పెరిగాయి.

1590లో కుతుబ్ షాహిల రాజధాని గోల్కొండ నుంచి హైదరాబాదుకు మారింది. 1591లో చార్మినార్ నిర్మాణం మొదలైంది. చార్మినార్ చుట్టూ ఈ హైదరాబాదు నగర నిర్మాణం జరిగింది. చార్మినార్, మక్కా మసీదులను వంద సంవత్సరాల పాటు నిర్మించారు. వజ్రాల వ్యాపారంలో 16, 17 శతాబ్దాలలో ఆదాయం పెరిగింది.

1686లో ఔరంగజేబు దాడి చేసి కొన్ని నెలల తర్వాత వెనుతిరిగి వెళ్ళాడు. 1687లో మరల దాడి చేసి 9 నెలలు పాటు ఫతే మైదాన్‌లో క్యాంపు చేశాడు. అదే ఈనాటి లాల బహదూర్ స్టేడియం ఉన్న ప్రాంతం. 1687 సెప్టెంబరు 21 నుంచి మొఘల్ సామ్రాజ్యంలో భాగమైంది. దీని పేరును దారుల్ జిహాద్‌గా మార్చి రాజధానిని గోల్కొండ నుంచి ఔరంగాబాదుకు మార్చారు. దక్కన్ సుబాగా మార్చారు.

ముబారీజ్ ఖాన్ గవర్నరుగా మక్కా మసీదును నిర్మించాడు. 12 గేట్లతో నగరం చుట్టూ గోడను నిర్మించాడు. 1714 లో ఫారూకియాన్ మీర్ ఖానుద్దీన్ సిద్దికి ని వైస్ రాయ్‌గా నియమించి నిజాం ఉల్ ముల్క్ అనే హెూదాను ఇచ్చాడు. మహమ్మద్ షా కాలంలో అసఫ్ జాహి బిరుదును పొందాడు.

1762 నుంచి అసఫ్ జాహి వంశ పాలన మొదలైంది. 1788 లో మచిలీపట్నం ఒప్పందంలో భాగంగా కోస్తా జిల్లాలను ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి రెంటుకు ఇచ్చాడు. 1855లో అసఫ్ జాహి 5 వచ్చిన తర్వాత కాలంలో ప్రభుత్వ కేంద్ర ట్రెజరీ, రెవిన్యూ, న్యాయశాఖల సంస్కరణలు జరిగాయి. దారుల్ ఉల్ ఉలూ అనే విద్యా సంస్థను స్థాపించాడు.

1857 సిపాయిల తిరుగుబాటులో భాగంగా తురీబాజాఖాన్, మౌల్వి అల్లా ఉద్దీన్‌లు 5000 సైనికులతో బ్రిటీషు సైన్యం మీద దాడి చేయించారు. 1866–1911 మధ్య సాలార్ జంగ్ మంత్రిగా మీర్ మహబుల్ ఆలీ ఖాన్ (3 సం.) పేరు మీద పరిపాలన సాగించాడు. 1879 లో నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే ఆరంభమైంది. నిజామ్ దానికి యజమాని. హుస్సేన్ సాగర్‌కు పడమర నాలుగు ఫ్యాక్టరీలు వచ్చాయి.

1901 లో హైదరాబాదులో జనాభా 4,48,000. 1901 లో శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపన. 1905 లో సికిందరాబాద్‌లో ఆంధ్ర సంవర్ధనీ గ్రంథాలయం స్థాపన. 1906 లో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి

స్థాపన. 1908 లో మూసీ నదికి పెద్ద వరద వచ్చింది. 15000 మంది చనిపోయారు. మూసీ నది మీద వంతెనలు నాశనం అయ్యాయి. పురానా పూల్ ఒక్కటే మిగిలింది. మోక్షగుండం విశ్వేశ్వరయ్యను వరద నివారణ సలహాదారుగా నియమించారు. 1911 లో నిజాం మరణించాడు. మీర్ ఖాశిం ఆలీ ఖాన్ నిజాం అయ్యాడు. ఈయన కాలంలో హైదరాబాదులో బేగం పేట విమానాశ్రయం, హైదరాబాదు స్టేట్ బ్యాంక్, ఉస్మానియా యూనివర్శిటీ, నిజామియా అబ్జర్వేటరీ, మొజాం జాహి మార్కెట్, నిజామియా హాస్పిటల్, అసెంబ్లీ హాలు, స్టేట్ సెంట్రల్ లైబ్రరీగా అసాఫియా లైబ్రరీ, హైకోర్టు, ఉస్మానియా జనరల్ హాస్పటల్ నిర్మించారు. ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్‌లను విశ్వేశ్వరయ్య సలహా మేరకు నిర్మిచారు.

173 వజ్రాల సేకరణను పెంచాడు. టైం మ్యాగజైన్ ప్రపంచ కుబేరుడిగా ప్రకటించింది. 1926లో సురవరం ప్రతాపరెడ్డి చే 'గోల్కొండ' పత్రిక స్థాపన. 1930 లో ఆంధ్ర మహాసభ స్థాపన. 1933 లో హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు. 1934 లో హైదరాబాదులో గాంధీ పర్యటన. 1938 లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పి.వి.నరసింహారావు, హయిగ్రీవాచారి తదితరులు వందే మాతరం ఉద్యమం–గీతాలాపన. బహిష్కరించబడ్డారు. 1938 సెప్టెంబరు 9న హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం.

1948 సెప్టెంబు 16న భారత సైన్యం హైదరాబాదులోకి ప్రవేశించింది. హైదరాబాదు స్టేట్‌గా భారతదేశంలో విలీనమైంది. 1800000 జనాభా హైదరాబాదు స్టేట్‌లో ఉండేవారు.

1955 లో అంబేద్కర్ హైదరాబాదును దేశ రెండవ రాజధానిని చెయ్యాలన్నాడు. మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాదు స్థాపన. 1956 నవంబరు 1 "పెద్ద మనుషుల ఒప్పందం" మేరకు తేదీన హైదరాబాద్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగమైంది.

1969 లో హైదరాబాదు జై తెలంగాణ ఉద్యమ కేంద్రం. 1975లో అసెంబ్లీ తీర్మానం మేరకు హైదరాబాదు పట్టణ అభివృద్ధి సంస్థ, హుడా ఏర్పాటైంది.

1990 లలో హైటెక్ సిటి నిర్మాణం జరిగింది. మాదాపూర్, గచ్చి బౌలిలు దీన్లో కలిశాయి. 1992 లో హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్ మీద బుద్ధ విగ్రహ స్థాపన. ట్యాంక్ బండ్ మీద 33 మహనీయులు విగ్రహాల

ఏర్పాటు.

2005 లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం మొదలై 2008 లో పూర్తయింది. 2007 లో గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్, GHMC ఏర్పాటైంది.

2014 లో ఆంధ్రప్రదేశ్ చీలగా హైదరాబాదు స్టేట్ భాగాలు స్టేట్ ఆఫ్ తెలంగాణగా ఆవిర్భవించింది. 2017 లో మెట్రో మొదలైంది.

హైదరాబాదులో ఉన్న ప్రముఖ విశ్వ విద్యాలయాలు :

ఉస్మానియా విశ్వ విద్యాలయం, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, ఇ.ఎఫ్.ఎల్. విశ్వ విద్యాలయం, ఇ.ఎఫ్.ఎల్. విశ్వవిద్యాలయం, మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం, యూనివర్శిటీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, నల్సార్‌లా విశ్వవిద్యాలయం, నిమ్స్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాదులు. హైదరాబాదు సిటీలోని జనాభా 77 లక్షలు, అర్బన్ ఏరియా జనాభా 100 లక్షలు.

3. గుంటూరు చరిత్ర

క్రీ.శ. 922-929 మధ్య ఈ ప్రాంతాన్ని పరిపాలించిన తూర్పు వేంగీ చాళుక్యరాజు కాలంలో గుంటూరు ప్రస్తావన ఉంది. క్రీ.శ. 1147-1158 మధ్య గల శాసనాల్లో గుంటూరు ప్రస్తావన ఉంది. సంస్కృతంలో 'గర్తపురి', 'గుంట్లపురి' అని ఉంది. నీటి కుంటలు ఆవరించి ఉన్న ప్రాంతం అని అర్థం. కుంట పక్కన వెలసిన ఊరు ఈ గుంటూరు. కుంట ఊరు చివరకు గుంటూరు అయింది.

క్రీ.శ. 1100 లో నాగ లిపిలో ఉన్న శాసనం అగస్త్యేశ్వర ఆలయంలో ఉంది. ఈనాటి గుంటూరులోని ఆర్. అగ్రహారం, పాత గుంటూరు కలసి ఒకప్పటి గుంటూరు ఏర్పడింది. 16వ శతాబ్దంలో యూరోపియన్ల రాకతో ఈ గుంటూరు జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యతను పొందింది. 1752లో ఫ్రెంచి వారు అప్పటి వరకు కొండవీడులో ఉన్న రాజధాని కేంద్ర కార్యాలయాలను గుంటూరుకు తరలించారు. రెండు పెద్ద చెరువులు ఇక్కడ ఉన్నందువల్ల ఫ్రెంచి వారు దీనిని ఎన్నుకున్నారు. ఈ గుంటూరును హైదరాబాదు నిజాములు, హైదర్ ఆలిలు విజయనగర సామ్రాజ్య పతనం తర్వాత పరిపాలించారు. 1788లో ఈ గుంటూరు బ్రిటీషు వారి పాలన కిందకు చేరింది. ఫ్రెంచి ఆస్ట్రానమిస్ట్ పియరి జాన్సన్ 1868 ఆగష్టు 18వ తేదీన వచ్చిన సూర్యగ్రహణాన్ని గుంటూరులో ఉండి పరిశీలించాడు. ఆయన హీలియంను కనుగొన్నాడు. ఆ తర్వాత గుంటూరు మద్రాసు ప్రావిన్సులో భాగమైంది.

గుంటూరును 1859లో జిల్లా హెడ్ క్వార్టర్స్‌గా రద్దు చేసి మరల 1904లో పునరుద్ధరించారు. 1890లో రైల్వే రవాణాతో లింకైంది. స్వాతంత్ర్యం తర్వాత కొత్త గుంటూరు వచ్చి చేరింది. అర్బన్ ప్రాంతాలైన బ్రాడీ పేట, అరండాల పేటలతో పాటు పట్టాభి పురం, చంద్రమౌళినగర్, సీతారామ నగర్, బృందావన్ గార్డెన్స్ గుంటూరులో కలిశాయి. 1960లలో రైల్వే లైను పైన ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో కొత్త గుంటూరు బాగా పెరిగింది. ఈ కొత్త గుంటూరులోనే తాలూకా కార్యాలయం, జిల్లా కోర్టు ఉన్నాయి.

2012 లో నల్లపాడు, పెద పలకలూరు, అంకిరెడ్డి పాలెం, అడవి తక్కెళ్ళపాడు, గోరంట్ల, పాతూరు, చౌడవరం, ఏటుకూరు, బుడంపాడు,

రెడ్డిపాలెం కలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో గుంటూరు అగ్రభాగాన నిలిచింది. ఈ గుంటూరు సముద్ర మట్టం నుంచి 108 అడుగుల ఎత్తులో ఉంటుంది. పక్కనే ఉన్న పేరేచర్ల దగ్గర రిజర్వు ఫారెస్ట్ ఉంది. గుంటూరు నుంచి 64 కి.మీ. దూరంలో బంగాళాఖాతం ఉంది. ఉష్ణమండల వాతావరణం ఉంటుంది. జులై నెలలో అత్యధిక వర్షపాతం రికార్డు అవుతుంది. సగటు ఉష్ణోగ్రత 28.5^0c ఉంటుంది. సగటు సంవత్సర వర్షపాతం 90 సెం.మీ. ఉంటుంది.

1981 లో 367699

1991 లో 471951

2001 లో 514461

2011 లో 743354

జనాభా గుంటూరులో ఉన్నారు. ప్రతి 1000 మందికి స్త్రీలు 1004 మంది ఉన్నారు. జాతీయ సగటు 940 మంది స్త్రీలు. 2018లో వేసిన అంచనా ప్రకారం గుంటూరు జనాభా 850000. తెలుగు మాతృ భాష వారు 545928. ఉర్దూ మాతృ భాష వారు 109574. హిందువులు 78%, ముస్లింలు 18%, క్రైస్తవులు 3.2%.

150 సంవత్సరాల చరిత్ర గల మున్సిపాలిటి. 1866 లో మున్సిపాలిటి అయింది. 1994 లో కార్పోరేషన్‌గా మారింది. 2012 లో పరిసర గ్రామాలను విలీనం చేశారు. 2014 తర్వాత ఏపి క్యాపిటల్ రీజియన్‌లో భాగమైంది. సంఘం జాగర్లమూడిలోని స్టోరేజి చేసిన కృష్ణ నీటిని తాగు నీటిగా అందిస్తున్నారు.

అగ్రికల్చరల్ మార్కెట్ డిపార్ట్‌మెంట్ ఆఫీసు, టుబాకో బోర్డ్, స్పైస్ బోర్డ్, ఎన్.సి.సి. హెడ్ క్వార్టర్స్, ఇండియన్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ సెంటర్, రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసు పని చేస్తూ వచ్చాయి. మిర్చి వ్యాపారానికి ప్రపంచ స్థాయిలో మెక్సికో తర్వాత స్థానం గుంటూరుది.

సినిమా హాల్సు, మాల్స్, జువెలరీస్, ఎరువులు, స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. జిన్నా టవర్ సెంటర్, నాజ్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ ముఖ్యమైన వ్యాపార సెంటర్లు. 17 పార్కులు ఉన్నాయి. నగర వనంను అభివృద్ధి చేస్తున్నారు. ఎన్.టి.ఆర్. బస్టాండు నుంచి ప్రతి రోజు 2000 బస్సులు బయటకు నడుస్తాయి. 2016కి 400 పాఠశాలలు ఉన్నాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రంథాలయం, రీజినల్

గ్రంథాలయం ఉన్నాయి. 1885లో ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల, తర్వాత హిందూ కళాశాల, గుంటూరు మెడికల్ కళాశాల, జె.కె.సి. కళాశాల, టిజెపిఎస్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎ.ఎల్.కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, ఆర్.వి.ఆర్. కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, సెయింట్ జోసెఫ్ ఉమెన్స్ బియిడి కళాశాల ముఖ్యమైన విద్యా సంస్థలు రూపుదిద్దుకున్నాయి. ప్రైవేటు రంగంలో రవి కళాశాల, విజ్ఞాన్ కాలేజి లాంటి అనేక సంస్థలు వచ్చాయి. 1980లకు ముందు తెలుగు రాష్ట్రంలోని విద్యార్థులతో మెడికల్ ఎంట్రన్సు శిక్షణలతో గుంటూరు కిటకిటలాడింది.

ప్రభుత్వ జనరల్ హాస్పటల్ పేరుకల హాస్పటల్. గుంటూరులోని కొత్తపేటలో డా॥ కొండబోలు బసవపున్నయ్య, డా॥ కాసరనేని సదాశివరావులు హాస్పటళ్ళను తొలిగా స్థాపించడంతో ఆ కొత్తపేట హాస్పటళ్ళకు అడ్డసైంది. ప్రపంచంలో అధిక జనసాంద్రత కల నగరాల్లో గుంటూరుది 24వ స్థానం. అమరావతి రాజధాని అయ్యాక గుంటూరు అభివృద్ధికి 1000 కోట్ల రూపాయిలు మంజూరయ్యాయి. తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలకు గుంటూరు నుంచి రవాణా సౌకర్యం ఉంది. కొండవీడు, అమరావతి, ప్రాచీన గుహలు, పెదకాకానిలు గుంటూరు సమీపాన కల దర్శనీయ ప్రాంతాలు.

4. విజయవాడ చరిత్ర

విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసంఖ్య పరంగా రెండవ పెద్ద నగరం. కృష్ణా జిల్లాలో, కృష్ణానది ఒడ్డున, పడమర సరిహద్దుగా ఇంద్రకీలాద్రి పర్వతం, ఉత్తర సరిహద్దుగా బుడమేరు నది ఉంది.

విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక, రాజకీయ, రవాణా, సాంస్కృతిక కేంద్రంగా నిలుస్తోంది. మద్రాసు–హౌరా, మద్రాసు–ఢిల్లీ రైలు మార్గాలకు విజయవాడ కూడలి.

విజయవాడకు ప్రస్తుత పేరు ఇక్కడి కనకదుర్గ మరో పేరు అయిన విజయ (విజయవాటిక) నుండి వచ్చింది. ఎండాకాలంలో మండిపోయే ఇక్కడి ఎండలను చూసి కట్టమంచి రామలింగారెడ్డి ఇది బెజవాడ కాదు బ్లేజ్ వాడ అన్నాడట.

విజయవాడ బెజ్జంవాడ, బెజవాడ, రాజేంద్రచోళపురం నగరం

విస్తీర్ణం 61.88 చ.కి.మీ వైశాల్యం

నగరం

మెట్రో ప్రాంతం : 110.44 చ.కి.మీ వైశాల్యం

సముద్రమట్టం నుండి ఎత్తు : 75 అడుగులు

2011 జనాభా ప్రకారం

నగరంలో : 10,48,240

ర్యాంకు : భారతదేశంలో 27వ నగరం

సాంద్రత : నగరంలో : 16,939/కి.మీ.

మెట్రో ప్రాంతంలో : 14,91,202

విజయవాడ అనే పేరు ఇటీవల ప్రాచుర్యం చెందగా పూర్వం నుంచీ బెజవాడ అన్న పేరు ఉంది. ఇక్కడి శాసనాల్లో ప్రాచీనమైన యుద్ధమల్లుని శాసనం, కొండవీడులోని మరో శాసనం ఈ ప్రాంతాన్ని బెజవాడగానే పేర్కొన్నాయి. ఈ రెండు పేర్లలో ఏది ఎలా వచ్చిందన్న దానిపై పలు కథలు, సిద్ధాంతాలు ఉన్నాయి. బ్రిటీష్ వారి రాకకు వేల సంవత్సరాల క్రితమే దీనికి బెజవాడ అన్న పేరు శాసనాల్లో కనిపిస్తూ ఉంది.

చరిత్ర

విజయవాడ విష్ణుకుండినుల్లో కొంతమందికి రాజధానిగా ఉండేది. క్రీ.శ. 565 ప్రాంతంలో విష్ణుకుండిన వంశ రాజైన మాధవ వర్మ విజయవాడ కేంద్రంగా పరిపాలించాడు.

అక్కన్న, మాదన్న గుహలు, మొగల్రాజపురం గుహలు 3, 4 శతాబ్దాలకు చెందినవి. ఇవి బౌద్ధారామాలనీ, తర్వాతి కాలంలో శైవులకు ఆలవాలమై శైవ దేవతా ప్రతిమలు అక్కడ ఏర్పడ్డాయని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. వీటిని విజయవాడను పరిపాలించిన శాలంకాయనులు కానీ, కృష్ణకు దక్షిణాన పాలించిన పల్లవులు కానీ నిర్మించారని భావిస్తున్నారు.

క్రీ.శ. 739లో చైనీస్ యాత్రికుడు యువాన్ చాంగ్ బెజవాడను సందర్శించాడు. ఈ నగరం తెనకచక రాజ్యంలో భాగంగా ఉండేదని రాసుకున్నాడు. ఈ తెనకచక అంటే ధాన్యకటకానికి రూపాంతరం. యువాన్ చాంగ్ ఇక్కడ బెజవాడ, సీతానగరం, ఉండవల్లి కొండల మీద గుహల్లో ఎందరో బౌద్ధ భిక్షువులు ఉండేవారని, సాయంత్రం అయితే అక్కడ వెలిగించిన దీపాల వెలుగులో బెజవాడ ప్రాంతమంతా కన్నుల పండువగా ఉండేదని రాసుకున్నాడు. ఇంద్రకీలాద్రి కొండమీద బౌద్ధ భిక్షువులు నివసించేందుకు కొండను తొలిపించి పలు చావడులు, వసారాలు నిర్మించి ఉన్నాయని రాశాడు.

వేంగి చాళుక్యుల కాలంలో విజయవాడ రాజకీయంగానూ ప్రాముఖ్యత సంతరించుకుంది. ఇదే సమయంలో విజయవాడ మీద రాష్ట్రకూటులు పలు దండయాత్రలు చేశారు. నగరం యుద్ధాల్లో చిక్కుబడిపోయి ఉండేది. పలుమార్లు చేతులు మారింది.

క్రీ.శ. 927లో వేంగి చాళుక్య రాజు రెండవ యుద్ధమల్లుడు రాష్ట్రకూటులతో ఒప్పందం చేసుకుని వారి సహాయంతో విజయవాడను తిరిగి ఆక్రమించుకున్నాడు. ఆ తర్వాత చోళులకు, చాళుక్యులకు మధ్య యుద్ధాలతో విజయవాడ రణరంగంగా మారింది. 70 సంవత్సరాల పాటు సాగిన పోరాటాలు, యుద్ధాల్లో విజయవాడ అరాచకంగా ఉండేది. పౌరులకు శాంతి భద్రతలు కరువై జీవితం దుర్భరమైంది.

క్రీ.శ. 999లో చోళ చక్రవర్తి రాజరాజ చోళుడు చాళుక్యులతో జరిగిన యుద్ధంలో నిర్ణయాత్మకంగా జయించి, విజయవాడను ఆక్రమించాడు. రాజరాజ చోళుడు మొదటి శక్తివర్మను విజయవాడలో తనకు సామంత రాజుగా

నియమించాక కూడా ఈ రాజకీయ అనిశ్చితి, అరాచక పరిస్థితులు తొలగిపోయాయి. వేంగి చాళుక్యులు ఆ ఓటమితో తమ రాజధానిని రాజమహేంద్రవరానికి మార్చారు.

11వ శతాబ్ది నుంచి విజయవాడ రాజకీయంగా ప్రాధాన్యత కోల్పోయింది. అయితే వాణిజ్య కేంద్రంగా మాత్రం అభివృద్ధి చెందింది. పురాతత్వ శాస్త్రవేత్త సీవెల్ ప్రకారం విజయవాడ ప్రాంతంలో క్రీ.పూ. 11 శతాబ్ది నాటివే 47 శాసనాలు లభించాయి. ఇవి కాక పరిసర ప్రాంతాల్లో జరిపిన తవ్వకాల ప్రకారం చూసినా వెయ్యేళ్ళ క్రితమే ఇక్కడ విశాలమైన నగరం ఉండేదని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు.

మొదటి నుంచీ కృష్ణా నది మీదుగా సముద్ర మార్గంలోకి సాగే జలమార్గంలోనూ, కళింగం (ఒడిశా), మధ్యదేశం (మధ్యప్రదేశ్), మహారాష్ట్ర, కర్నాటక, దక్షిణ ప్రాంతాల నుంచి వచ్చే భూమార్గాల్లోనూ కూడలిగా ఉండేది. ఈ కారణంగా బెజవాడ కీలకమైన వ్యాపార కూడలిగా అభివృద్ధి చెందింది. ఆంధ్రదేశంలోని ప్రధానమైన నగరాలు, రేవు పట్టణాలను కలుపుతూ ఉండే రాచబాటలను కలుపుతూ, కీలకమైన వాణిజ్య కేంద్రాలుగా వెలిగిన పట్టణాల్లో బెజవాడ కూడా ఉండేది. వ్యాపారపరంగా విజయవాడకు ఎంత ప్రఖ్యాతి ఉన్నా 11 శతాబ్ది నుంచి ఏ సామ్రాజ్యానికీ రాజధానిగా ఉండేది కాదు.

కాకతీయులు, రెడ్డి రాజులు, గజపతులు వంటి పలువురు శక్తిమంతులైన రాజ్యాలు, సామ్రాజ్యాలు విజయవాడను ఒక వ్యాపార కేంద్రంగానే పరిగణించేవారు. రాజకీయంగా ప్రాముఖ్యత ఉండేది కాదు. పలువురు సామంత రాజుల పరిపాలనలో నగరం ఉండేది.

15వ శతాబ్దిలో ఆంధ్ర క్షత్రియులులో వశిష్ట గోత్రానికి చెందిన పూసపాటి రాజ వంశస్థులు విజయవాడ నగరాన్ని పాలించారు. గజపతులపై తీరాంధ్ర ప్రాంతం మీదుగా దండయాత్రకు తరలివెళ్లినపుడు శ్రీ కృష్ణదేవరాయలు విజయవాడలో విడిది చేశాడు. సమీపంలోని శ్రీకాకుళ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి శ్రీకాకుళ ఆంధ్ర మహా విష్ణువును సందర్శించి, ఆంధ్ర విష్ణువు ఆనతి మేరకు ఆముక్తమాల్యద కావ్యాన్ని ప్రారంభించినట్టుగా అవతారికలో రాసుకున్నాడు.

విజయవాడ 16వ శతాబ్ది తర్వాత పూర్తిగా తన ప్రాధాన్యత కోల్పోయింది. రెండు శతాబ్దాల పాటు తన పూర్వ వైభవం పోగొట్టుకుని కొద్దిపాటి ప్రాంతానికి పరిమితమైపోయింది.

ఈస్టిండియా కంపెనీ పాలనా కాలంలో 1832లో సంభవించిన తీవ్రమైన కరువు తర్వాత ఆర్థర్ కాటన్ 1839లో కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మించి నదీ జలాలతో సేద్యాన్ని అభివృద్ధి చేయాలని నివేదిక తయారు చేశాడు. ఈ నివేదిక 1850లో లండన్లోని కంపెనీ కోర్ట్ ఆఫ్ డైరెక్టర్ల ఆమోదంతో పాటుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేయమన్న ఆదేశం వెలువడింది. కాటన్ నేటి పలనాటి ప్రాంతంలోని గనికొండ ప్రాంతంలో, ముక్త్యాలలో, ఇబ్రహీం పట్నంలోనూ పరిశీలించి, వాటన్నిటినీ పక్కనపెట్టి తుదకు విజయవాడను బ్యారేజికి అనువైన స్థలంగా ఎంపిక చేశాడు. 19వ దశకం మధ్యలో జరిగిన ఈ పరిణామం తిరిగి విజయవాడకు ప్రాధాన్యత తెచ్చి పెట్టడానికి ఒక ముఖ్యకారణమైంది.

1940ల వరకూ విజయవాడ వన్ టౌన్ ప్రాంతమంతా చిన్న చిన్న అడవులు, వాగులు, కొండలతో జనావాసాలకు వీల్లేకుండా ఉండేది. 1949 తర్వాత వన్‌టౌన్ జనసాంద్రత హఠాత్తుగా పెరిగిపోయింది. విజయవాడ కొండలెక్కడం మొదలుపెట్టింది.

1953లో మద్రాసు నుంచి ఆంధ్ర ప్రాంతాలు విడదీసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసేప్పుడు తాత్కాలిక రాజధానిగా విజయవాడను నిర్ణయించాలని ప్రతిపాదన వచ్చింది. ప్రధానంగా విజయవాడపై రాజకీయంగా పట్టుసాధిస్తున్న కమ్యూనిస్టులు విజయవాడను కానీ, విజయవాడ–గుంటూరు కానీ రాజధాని చేయాలని ప్రతిపాదించగా ఒక్క ఓటు తేడాతో ప్రతిపాదన వీగిపోయింది.

ఆంధ్ర రాష్ట్రానికి తాత్కాలిక రాజధానిగా కర్నూలు మూడేళ్ళు, ఆపైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాదు 1956 నుంచి 2014 వరకు కొనసాగాయి.

19, 20వ శతాబ్దాల్లో కృష్ణా జిల్లా కేంద్రంగా కూడా వందల ఏళ్ళుగా ఓడరేవు పట్టణంగా కీలక స్థానంలో ఉన్న మచిలీపట్నమే ఉండేది కానీ విజయవాడ కాలేదు. విజయవాడ మాత్రం రాజధానిగానో, జిల్లా కేంద్రంగానో లేకున్నా వ్యాపార, సాంస్కృతి, రాజకీయ, మీడియా కేంద్రంగా అభివృద్ధి చెందింది.

2000 నాటికే కోస్తాలో పలు రంగాలకు కేంద్రంగా ఉంది. 2014లో తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి కోస్తా–రాయలసీమ ప్రాంతాలతో ఆంధ్రప్రదేశ్ మిగలడంతో విజయవాడ గుంటూరులకు దగ్గరగావున్న అమరావతి రాజధాని అయింది.

ప్రకాశం బ్యారేజి నిర్మాణం తర్వాత ఏలూరు రోడ్డు, బందరు రోడ్డుల వెంట వ్యాపార కేంద్రాలు పెరిగాయి. ఒన్‌టౌన్‌లో హోల్ సేల్ వ్యాపారం కొనసాగుతూ ఉంది.

చారిత్రింగా జనాభా

సంవత్సరం జనాభా + %

1871, 8,206 –

1881, 9,366 + 14.1%

1891, 20,224 + 115.9%

1901, 24,224 + 19.8 %

1911, 32,867 + 35.7%

1921, 44,159 + 34.4%

1931, 60,427 + 36.8%

1941, 86,184 + 42.6%

1951, 1,61,198 + 87.0%

1961, 2,34,360 + 45.4%

1971, 3,44,607 + 47.0%

1981, 5,43,008 + 57.6%

1991, 8,45,756 + 55.8%

2001, 10,39,518 + 22.9%

2011, 14,91,202 + 43.5%

కీలకమైన భౌగోళిక స్థానంలో నెలకొని వుండడంతో విజయవాడ పలు వ్యాపారాలకు కేంద్రమైంది. నీటి పారుదల సౌకర్యాలు పెరిగి వ్యవసాయ ప్రధాన జిల్లాలుగా రూపుదిద్దుకున్న కోస్తాంధ్ర జిల్లాలకు రవాణాపరంగా కేంద్రమైన విజయవాడ సహజంగానే వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ అయింది.

చెరకు, వరి, మామిడి పంటల ఉత్పత్తులకు ఇది చాలా పెద్ద వాణిజ్య కేంద్రం. ఇందుకు తోడు వినియోగదారుల అవసరాలను తీర్చే వర్తకం, రవాణా, ప్రయాణ, విద్య, వైద్య సదుపాయాలు నగరం వ్యాపారానికి పట్టుకొమ్మలు. ఇంకా మోటారు వాహనాలు విడిభాగాలు (ఆటోనగర్), ఇనుప సామాను, గృహనిర్మాణ సామగ్రి, దుస్తులు తయారీ, మరికొన్ని చిన్న తరహా పరిశ్రమలు ఉన్నాయి. అధికంగా వ్యాపారం పాత నగర భాగం (వన్ టౌన్), కాళేశ్వరరావు మార్కెట్‌లలో జరుగుతుంది.

గవర్నర్‌పేట, బీసెంట్‌రోడ్‌లు దుస్తులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర గృహ వినియోగ వస్తువుల వ్యాపారానికి కేంద్రాలు. లబ్బీపేట, ఎమ్.జి.రోడ్‌లలోను, మరికొన్ని చోట్ల పెద్ద పెద్ద షాపింగ్ కాంప్లెక్సులు వెలిశాయి.

తెలుగు సినిమా నిర్మాణం మొదట మద్రాసులో, తర్వాత హైదరాబాద్‌లో కేంద్రీకృతమై ఉన్నా, తొలి నుంచీ పంపిణీ వ్యవస్థకు విజయవాడ కేంద్రంగా నిలిచింది. రెండు దశాబ్దాల పాటు ఇబ్బడిముబ్బడిగా తెలుగు సినిమా పంపిణీ వ్యాపారం జరిగింది. నవయుగ పిక్చర్స్, పూర్ణా పిక్చర్స్, అన్నపూర్ణా ఫిలింస్, లక్ష్మీ ఫిలింస్, లక్ష్మీ చిత్ర, రాజశ్రీ, విజయా వంటి పంపిణీ సంస్థలన్నీ ఇక్కడ నెలకొన్నాయి.

విజయవాడ నగరం తెలుగు ముద్రణ, ప్రచురణ రంగాలకు ముఖ్య కేంద్రం. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో హోల్‌సేల్ వ్యాపారం విజయవాడ నుండి పెద్దయెత్తున జరుగుతుంది. వస్త్రాలు, ఇనుప సామానులు, పప్పుధాన్యాలు, ఎరువులు, మందులు వంటివి ఇక్కడి నుండి సరఫరా చేయబడుతాయి.

విజయవాడ జంక్షన్ రైల్వే స్టేషను, దక్షిణ భారతదేశంలో అతి పెద్ద రైల్వే జంక్షన్.

విజయవాడ నగర పౌర పరిపాలనా బాధ్యతలు విజయవాడ నగర పాలక సంస్థవి. 1888 ఏప్రిల్ 1న పురపాలక సంఘం ఏర్పడగా, 1960లో సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా లభించింది.

1981లో నగర పాలక సంస్థ ఏర్పడింది. 2012 నాటికి నగరపాలక సంస్థ 61.8 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించింది. 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ నగరం, చుట్టుప్రక్కల ప్రాంతాలను కలుపుకుని గ్రేటర్ విజయవాడ (మెట్రో) ఏర్పాటు చేసింది. దాని పరిధి 160 చదరపు కిలోమీటర్ల మేరకు విస్తరించింది.

మెట్రోనగరంలో విజయవాడ నగరపాలక సంస్థతో పాటు కలిసిపోయిన అంబాపురం, బుద్దవరం, దోనేటికూరు, ఎనికేపాడు, గంగూరు, గన్నవరం, గొల్లపూడి గ్రామాలు, మెట్రోపాలిటన్ ప్రాంతంలో గూడవల్లి, జక్కంపూడి, కానూరు, కీసరపల్లి, నిడమానూరు, నున్న, పాతపాడు, పెనమలూరు, ఫిర్యాదీనైనవరం, పోరంకి, ప్రసాదంపాడు, రామవరప్పాడు, తాడిగడప, యనమలకుదురు వుంటాయి.

విజయవాడ నగరం కృష్ణా జిల్లా పరిపాలనా కేంద్రం కాదు. నగరపాలక

సంస్థ కార్య నిర్వహణ బాధ్యతలు మున్సిపల్ కమీషనర్ వి. కమీషనర్ కింద రెవెన్యూ, ఇంజనీరింగ్, మంచినీటి సరఫరా, క్రీడలు మొదలైన 13 విభాగాల అధికారులు పనిచేస్తారు. వి.జి.టి.ఎం.వుడా విజయవాడ ద్వారా నగరంలో పచ్చదనం పార్కులు రహదారులు ఫ్లై ఓవర్లు నిర్మించబడ్డాయి.

నగరంలో 1,264.24 కి.మీ. రోడ్లు ఉన్నాయి. వీటికి తోడు వందలాది ప్రైవేటు బస్సులు హైదరాబాదుకు, ఇతర ప్రధాన నగరాలకు నడుస్తుంటాయి. నగర ప్రయాణంలో, బందర్, ఏలూరు మరియూ రైవేస్ కాలవలపై ఉన్న 16 వంతెనలు కీలకం. నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఉడా చేపట్టిన ఇన్నర్ రింగ్‌రోడ్డు నైనవరం గేటు (వైవీరావు ఎస్టేట్స్) నుంచి పైపుల రోడ్డు సెంటర్ వరకు ప్రారంభించిన తొలి విడత పనులు హైదరాబాద్, కోల్‌కతా జాతీయ రహదారికి అనుసంధానంగా చేపట్టిన ఇన్నర్ రింగ్‌రోడ్డు రెండవ విడత కూడా పూర్తయితే నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు శివారు ప్రాంతాలకు మహర్దశ వరించినట్లే. పాయకాపురం నుంచి రామవరప్పాడు రింగ్‌రోడ్డు పూర్తి చేయాల్సి ఉంది. హైదరాబాద్ నుంచి కోల్‌కతా వెళ్ళే వాహనాలు గొల్లపూడి, నైనవరం ఫ్లై ఓవర్ మీదుగా ఇన్నర్ రింగ్‌రోడ్డుకు చేరి నగరంతో సంబంధం లేకుండా రామవరప్పాడు రింగురోడ్డుకు చేరుకుంటాయి. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలు రామవరప్పాడు రింగు నుంచి నేరుగా గొల్లపూడికి చేరుకుంటాయి. నగరానికి బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు ప్రధాన రహదారులు.

జాతీయ రహదారి 16, జాతీయ రహదారి 65, నగరాన్ని ఇతర రాష్ట్రాలతో కలుపుతుంది. జాతీయ రహదారి 30, చత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌ను నగర సమీపంలోని ఇబ్రహీం పట్నం వరకు కలుపుతుంది. నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు, ఇన్నర్ రింగు రోడ్డు, జాతీయ రహదారి 16, 65కు అనుసంధానంగా అయ్యి ఉంది. హైదరాబాద్ నుంచి కోల్‌కతా వెళ్ళే వాహనాలు గొల్లపూడి, నైనవరం ఫ్లై ఓవర్ మీదుగా ఇన్నర్ రింగ్‌రోడ్డుకు చేరి నగరంతో సంబంధం లేకుండా రామవరప్పాడు రింగురోడ్డుకు చేరుకుంటాయి. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలు రామవరప్పాడు రింగు నుంచి నేరుగా గొల్లపూడికి చేరుకుంటాయి.

బెంజ్ సర్కిల్ :

గతంలో తాడేపల్లి మీదుగా కృష్ణానది కరకట్ట మీదుగా బైపాస్

నిర్మించాలని ప్రతిపాదించారు. దీనికి బదులుగా ప్రతిపాదిస్తున్న బైపాస్ రోడ్డు మంగళగిరి ఎన్.ఆర్.ఐ. కళాశాల నుంచి ప్రారంభమై పెదవడ్లపూడి, నూతక్కి గ్రామాల మీదుగా కృష్ణానది దాటి విజయవాడ, మచిలీపట్నం (ఎన్.హెచ్-9) దాటి ఎన్.హెచ్-5లో నిడమానూరు వద్ద కలుస్తుంది.

విజయవాడ జంక్షన్ రైల్వే స్టేషను :

సబర్బన్ రైళ్ళు విజయవాడ నుండి గుంటూరు, తెనాలి వరకు సేవలు అందిస్తున్నాయి. కొత్త సర్కులర్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించారు, ఇది రాజధాని అమరావతి వరకు ఉంటుంది. విజయవాడ మెట్రో ప్రాజెక్టు రెండు కారిడార్లలో కడుతున్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఎ1గా గుర్తింపు పొందింది. భారతీయ రైల్వేల్లో అత్యంత రద్దీ జంక్షను విజయవాడ రైల్వే డివిజను ప్రధాన కార్యాలయం కూడా ఇక్కడే ఉంది.

విమానాశ్రమము :

విజయవాడ విమానాశ్రమము విజయవాడకు 19 కి.మీ. దూరంలో ఉన్న గన్నవరం దేశీయ విమానాశ్రయం నుండి హైదరాబాద్, బెంగుళూర్, చెన్నై, ముంబై, జైపూర్, వైజాగ్, తిరుపతి, ఢిల్లీ నగరములకు విమాన సౌకర్యము ఉంది. 3 మే 2017న, విమానాశ్రయాన్ని ఆధునీకరించారు, అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో, 622,354 మంది దేశీయ ప్రయాణీకులు ప్రయాణించారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 56.1% ఎక్కువ. అదే ఆర్థిక సంవత్సరంలో, 10,333 విమానాలతో, 54.8% వృద్ధి నమోదు చేసిది.

విద్య :

ఎన్.టి.ఆర్. ఆరోగ్య వైద్య శాస్త్ర విశ్వవిద్యాలయం. దేశంలోనే మొదటి ఆరోగ్య వైద్య విశ్వవిద్యాలయం. ఇక్కడ ఉన్న ఒకే ఒక విశ్వవిద్యాలయం ఎన్.టి.ఆర్. యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్. కాని ఇంటర్మీడియట్ స్థాయిలో విజయవాడ రాష్ట్రంలో పెద్ద విద్యా కేంద్రంగా స్థానం సాధించింది. ఇబ్బడి ముబ్బడిగా స్థాపించబడిన ప్రైవేట్ రెసిడెన్షియల్ కాలేజీలు, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా ఇందుకు దోహదం చేశాయి.

సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల విజయవాడ మొగల్రాజపురములో ఉంది. సిద్ధార్థ ఎకాడెమీ వారిచే 1977లో స్థాపించబడింది.

సాధారణ ప్రభుత్వ వైద్యశాలని మరిన్ని సూపర్ స్పెషాలిటీ విభాగాలతో

అత్యాధునిక ఆసుపత్రిగా తీర్చిదిద్దే ప్రతిపాదన కార్యరూపం దాల్చనుంది. ప్రైవేట్ రంగంలో అత్యాధునిక ఆసుపత్రులున్నాయి.

ఆకాశవాణి విజయవాడ కేంద్రం రేడియో శ్రోతలకు తెలుగు ప్రసారాలను అందించడంతో పాటు అందులో పనిచేసిన పలువురు సాహిత్యకారులు, కళాకారులకు విజయవాడను స్థిరనివాసం చేసింది.

ఆకాశవాణి విజయవాడ కేంద్రం 1948 డిశంబరు 1న ప్రారంభించబడింది. దీని భవనం జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పేరుబెట్టారు.

విజయవాడ నగర సంస్కృతిలో సినిమాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. 1921లోనే నగరంలో ప్రారంభమైన మారుతీ హాలుతో సినిమాల ప్రదర్శన ప్రారంభమైంది. దుర్గా కళామందిరం (1923), రామా టాకీసు (1929) వంటి సినిమా హాళ్ళు తెలుగు సినిమా టాకీలు ప్రారంభం కావడానికి ముందే విజయవాడలో వెలిశాయి. తెలుగు సినిమా రంగం ప్రారంభమయ్యాక నిర్మాణ కేంద్రం కాలేకపోయినా పంపిణీ కేంద్రంగా విజయవాడ అభివృద్ధి చెందింది. దానితోపాటుగా తెలుగు సినిమా రంగంపై చర్చా గోష్టులు, సమావేశాలు, అభిమాన సంఘాలు, సినిమా పత్రికలు వంటి వాటన్నిటికీ కూడా స్థానంగా నిలిచింది. నగరంలో విజయవాడ ఫిలిం సొసైటీ ఏర్పడి ఉత్తమ చిత్రాలను ఆదరించేలా ప్రేక్షకుల్లో అభిరుచి పెంపొందించాలన్న లక్ష్యంతో చాలాకాలం పనిచేసింది. ఈ పరిణామాలన్నీ నగర జన జీవితంలో సినిమా ప్రభావం చూపడానికి దోహదపడ్డాయి.

'విశాలాంధ్ర' విజయవాడ నుండి ప్రారంభమైన తొలి తెలుగు వార్తాపత్రిక. 2013-14 వార్షిక ప్రెస్ నివేదిక ప్రకారం, విజయవాడ నుండి వెలువడే పెద్ద, మధ్యమ వార్తాపత్రికలలో ఆంధ్రజ్యోతి, ఈనాడు, సాక్షి, సూర్య, ఆంధ్రప్రభ, వార్త, ప్రజాశక్తి, ఉదయ భారతం ఉన్నాయి. టీవీ ఛానెళ్ళు అభివృద్ధి చెంది వాటి స్థానాన్ని తీసుకునేవరకూ విజయవాడ నగరంలో పలు పత్రికల సాయంకాలం ఎడిషన్లు, కొన్ని ప్రత్యేకమైన సాయంకాలం పత్రికలు తాజా వార్తలు అందించేవి.

విజయవాడ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రచురితమయ్యే అనేక ప్రచురణల కేంద్రం. ఓ అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రచురితమయ్యే పుస్తకాలలో 90% పుస్తకాలు ఇక్కడి నుండే ముద్రితం, ప్రచురితమౌతున్నాయి. విజయవాడ

పుస్తక ఉత్సవం, ప్రతి సంవత్సరం ఇక్కడ జరుగుతుంది. ఈ ఉత్సవం దేశంలోనే కోల్‌కత తరువాత, రెండవ అతిపెద్ద ఉత్సవం. విశాలాంధ్ర, ప్రజాశక్తి, నవోదయ, జయంతి, అరుణ, మైత్రి ప్రచురణ సంస్థలు ఉన్నాయి.

విజయవాడలో పుస్తక ప్రచురణ సంస్థలు, పుస్తకాల షాపులు, గ్రంథాలయాలు సాహిత్య వాతావరణాన్ని కల్పించాయి. 1903లో ఇ.సుబ్బు కృష్ణయ్య ఆస్తిక పుస్తక భాండాగారం పేరిట గ్రంథాలయాన్ని స్థాపించాడు. 1916లో దీనిని బకింగ్ హాం పేటలోని శాశ్వత భవనంలోకి మార్చి, శ్రీ రామ్మోహన ధర్మ పుస్తక భాండాగారంగా పేరు మార్చారు. దీన్నే సాధారణంగా శ్రీ రామ్మోహన గ్రంథాలయంగా వ్యవహరిస్తారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిని, జైల్లో మరణించిన వెలిదండ్ల హనుమంతరావు పేరు మీదుగా హనుమంతరాయ గ్రంథాలయం 1934 డిశంబరు 2న ప్రారంభమైంది. చిరకాలం నుంచి ఈ గ్రంథాలయాలు నగరంలో సాంస్కృతిక కేంద్రాలుగా విలసిల్లాయి.

ఈ నగరంలో దాదాపు 20 ఐ.టీ. సంస్థలున్నాయి. 2006-07 ఆర్థిక సంవత్సరంలో ఇవి 42 కోట్ల రూపాయల ఆదాయం తెచ్చిపెట్టాయి.

5. ముంబాయి చరిత్ర

పశ్చిమ భారత తీర ప్రాంతం సుమారు 9 కోట్ల సంవత్సరాల క్రితం ఆఫ్రికా తూర్పున కల మడగాస్కర్ నుంచి చీలిందని భూగర్భ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. బ్రిటీష్ ఆర్కియాలజిస్ట్ మాల్కం టాడ్ ప్రకారం ప్లీస్టోసీన్ యుగంలో ఏర్పడిన సెడిమెంట్లు కండివ్యాలి దగ్గర 1939లో కనిపించాయి. ప్రస్తుత ముంబాయి నగరం అంతకు ముందు ఉన్న ఏడు దీవులు కలపగా రూపొందినదే. అవి : ముంబాయి, పారెల్, మజగోవన్, మహిం, కొలాబా, వర్లి, లిటిల్ కొలాబా అనే ద్వీపాలు. వాటి చుట్టూ అరేబియా సముద్ర జలాలు. కోలి అనే చేపలు పట్టుకుని జీవించే వారు ఈ ద్వీపాల్లో నివసించే వారు. వీరు ద్రావిడులు. వింధ్య పర్వత శ్రేణుల పాద భూముల నుంచి, గుజరాత్, కొంకణ్ ప్రాంతాల వారిని కలుపుకున్నారు. ఆ విధంగా మూడు నాలుగు తెగల వారు అక్కడ జీవించేవారు. వారి మతం యానిమిజం అనవచ్చు.

క్రీ.పూ. 1000 సంవత్సరాల కాలానికి ఈ ప్రాంతం ఈజిప్టు, పర్షియాల సముద్ర వ్యాపారం సాగేది. క్రీ.పూ. 3వ శతాబ్దంలో ఈ ప్రాంతం మౌర్య అశోక సామ్రాజ్యంలో భాగం. ఆ చక్రవర్తి ప్రోత్సాహంతో ఈ దీవులు బౌద్ధ మతానికి నిలయాలయ్యాయి. క్రీ.పూ. 3వ శతాబ్దం మధ్యలో అనేకమంది బౌద్ధ పండితులు, కళాకారులు కృషి చేసి కన్హేరి గుహలను, మహకాలి గుహలను తొలిచి కళా ఖండాలను రూపొందించారు.

క్రీ.పూ. 185లో మౌర్య సామ్రాజ్య పతనంతో శాతవాహనుల కిందకు ఈ ఏడు దీవులు వెళ్ళాయి. ఇప్పటి నాలా సపోరా పోర్ట్ నుంచి రోమ్ సామ్రాజ్యంతో నౌకా వ్యాపారం సాగేది. క్రీ.పూ. 150ల నాటి టాలమి ప్రకారం ఈ ఏడు దీవులను గ్రీకులు హెప్టానేషియా అనే వారు.

క్రీ.శ. 250లో శాతవాహనుల పాలన అంతమై పశ్చిమ మహారాష్ట్ర అభీరాలు, విదర్భ వాకాటకులు అధికారం నిలిపారు. క్రీ.శ. 417 వరకు అభీరాలు పరిపాలించారు. క్రీ.శ. 5వ శతాబ్దంలో మధ్య భారతానికి చెందిన కలాచూరీలు పరిపాలించారు. కొంకణ్‌ను పరిపాలించే మౌర్యులు 6, 7 శతాబ్దాలలో పరిపాలించారు. వారి కాలంలోనే 530 ప్రాంతంలో జోగేశ్వరి గుహలను చెక్కించారు. ఎలిఫెంటా గుహలు 6వ శతాబ్దానివి. నెస్టోరియన్

చర్చి భారతదేశంలోకి ప్రవేశించినప్పుడు క్రైస్తవం ఈ దీవులకు చేరింది.

కర్నాటకలోని బాదామి చాళుక్యులు పులకేశిని 2 నాయకత్వాన 610లో ఈ దీవులను ఆక్రమించడంతో మౌర్యుల పెత్తనం తొలగిపోయింది. 749-750లో రాష్ట్రకూట వంశానికి చెందిన దంతిదుర్గ ఈ దీవులను జయించాడు. 810-1260 మధ్య కొంకణ్ ప్రాంత సిల్హారా వంశం వారు పాలించారు. 10వ శతాబ్దంలో వాకేశ్వర్ ఆలయ నిర్మాణం జరిగింది. 12వ శతాబ్దంలో బ్యాంగంగ ట్యాంకు నిర్మాణం ఈ సిల్హారాల పాలనలోనే జరిగింది.

1292 లో మార్కోపోలో నాయకత్వంలో 13 నౌకలు ఈ హార్బర్ గుండా ప్రయాణించాయి. 13వ శతాబ్దంలో భీమ్ దేవ్ రాజు పాలన సాగింది. ఆయన రాజధాని మహికాఆవలి. ఆయన బాబుల్ నాథ్ ఆలయాన్ని మొదటగా నిర్మించాడు. ఆయనే పండ్ల మొక్కలను, కోకోనట్ చెట్లను ఈ దీవుల్లోకి తెచ్చాడు. 1297 ప్రాంతంలో పఠారీ ప్రభువులు పఠాన్ నుంచి, ఇతర సౌరాష్ట్ర ప్రాంతం నుంచి మహిం ప్రాంతానికి వలస తెచ్చారు. పాల్షీలు, పచకాల్షీలు, బండారీలు, వడవల్‌లు, బోయిలు, అగ్రీలు, బ్రాహ్మణులను ఆయనే ఈ దీవులకు తీసుకు వచ్చాడు. ఆయన అనంతరం ఆయన కొడుకు ప్రతాప్ బింబ కాలంలో ఖిల్జీ వంశానికి చెందిన ముబారక్ ఖాన్ 1318లో మహిం, సాక్సెటీ దీవులను ఆక్రమించాడు. తరవాత ప్రతాప్ బింబ, ఆయన తమ్ముడు వాటిని 1348 వరకు పరిపాలించారు.

1348 లో ఈ దీవులు గుజరాత్ ముస్లింల పాలన కిందకు చేరగా 1391 వరకు వారు పాలించారు. 1391 నుంచి బహమనీ సుల్తానుల పాలన సాగింది. 15వ శతాబ్దంలో వారి నుంచి బండారీలు స్వాధీనం చేసుకుని 7 సంవత్సరాలు పరిపాలించారు. 1431 లో పాలించిన గుజరాత్ సుల్తానుల కాలంలో హాజీ ఆలీ దర్గా, మహింలో నిర్మించారు.

బహమనీ సుల్తానుల పాలన తర్వాత 1482-1518 మధ్య బహదూర్ఖాన్ జిలాని, మహమ్మద్ గావన్‌లు తిరుగుబాటు చేసి కొంకణ్‌తో పాటు ఈ దీవులను జయించారు.

1508 లో పోర్చుగీసు నావికుడు సహజ నౌకాశ్రమంగా ఉన్న లోతైన సముద్ర ప్రాంతానికి చేరి దానిని “బొంబాయా” అన్నాడు. 1526 లో పోర్చుగీసు వారు బాసీన్‌లో తమ ఫ్యాక్టరీని నెలకొల్పారు.

23 డిశంబరు 1534న బహదూర్ షా ముంబాయి, బాసీన్ దీవులను

పోర్చుగీసు వారికి వారి సహాయ ప్రతిఫలంగా ఇచ్చారు.

1535 అక్టోబర్ 25న బహదూర్ షా పోర్చుగీసు వైశ్రాయి నూనో ద కున్హాకు బాసిన్‌ను మరియు ఏడు దీవులను అప్పగించాడు.

పోర్చుగీసు వారు తమ మత సంస్థలను నిర్మించడం ఆరంభించారు. 1540లో సెయింట్ మైఖేల్ చర్చిని మహింలో నిర్మించారు. పోర్చుగీసు వారు స్థానికులతో వివాహాలను ప్రోత్సహించారు. రోమన్ కాథలిక్ చర్చిని బలపరచారు. స్థానిక మహింలోని కోలి, కుంబి, కుంబార్ తెగల జనాభాను, వర్లీ, బాసీన్‌లోని వారిని తమ మతంలోకి మార్చడం మొదలు పెట్టారు. ఈ కాలంలో బొంబాయి వ్యాపారం కోకోనట్లు, కోయిర్ మీద ఆధారపడింది.

సెయింట్ ఆండ్రూస్ చర్చిని బంద్రాలో 1575లో నిర్మించారు. పోర్చుగల్‌ను స్పెయిన్ వారు ఆక్రమించడంతో మసాళా మార్గాన్ని అనుసరించి ముందుగా డచ్చి వారు, బ్రిటీషు వారు వచ్చారు.

1612లో బొంబాయి గురించి సూరత్ దగ్గర బ్రిటిష్ వారికి పోర్చుగీసు వారికి యుద్ధం జరిగింది. 1640 నుంచి పార్సీలు రావడం మొదలైంది. ఇంగ్లాండు రాజు చార్లెస్ 2 కి పోర్చుగల్ కాథరిన్‌కు వివాహ ఒప్పందంలో భాగంగా 8 మే 1661న బొంబాయిని కట్నంగా చార్లెస్‌కు ఇవ్వడంతో బొంబాయి బ్రిటీషు వారి కిందకు వచ్చేసింది.

1668 సెప్టెంబరు 21న బ్రిటీషు రాజు బొంబాయిని ఈస్ట్ ఇండియా కంపెనీకి సంవత్సరానికి 19 ఫౌండ్లకు అద్దెకు ఇచ్చాడు. కంపెనీ వారు వేర్ హౌసులు కట్టడం మొదలు పెట్టారు. బొంబాయి కోటను కట్టారు. గెరాల్డ్ ఆంగియర్ గవర్నరుగా ఉన్నప్పుడు 1670 లో పార్సీ వ్యాపారి భీమ్ జి పరీఖ్ అనే అతను బొంబాయిలోకి మొట్టమొదటి ప్రింటింగ్ ప్రెస్‌ను తెచ్చాడు. 1661-1675 మధ్య జనాభా 10000ల నుంచి 60000లకు పెరిగింది.

1686 లో ఈస్టిండియా కంపెనీ వారు తమ హెడ్ క్వార్టర్స్‌ను సూరత్ నుంచి బొంబాయికి మార్చారు. ఆ విధంగా బొంబాయి కంపెనీ వారి పాలక రాజధాని అయింది. 17వ శతాబ్దం ఆఖరుకు బొంబాయి ఒక పెద్ద వ్యాపార కేంద్రమైంది. 1728 లో మేయర్ కోర్టు మహలక్ష్మిలో ఏర్పాటయింది. 1735 లో నౌకా నిర్మాణ కేంద్రం, నావల్ డాక్ యార్డ్ మొదలయ్యాయి. 1769 లో జార్జి కోటను డోంగ్రి ఫోర్ట్ స్థలం మీద నిర్మించారు.

1782 లో విలియం హార్న్‌బి గవర్నరుగా వచ్చి, హార్న్ బి వెల్లార్డ్

ఇంజినీరింగ్ ప్రాజెక్టును మొదలుపెట్టి, ఏడు దీవుల బొంబాయిని ఒకే దీవిగా మార్చేందుకు 1784లో పనులు ప్రారంభించాడు. 1789 లో 'బాంబే హెరాల్డ్', 1790 లో 'బోంబే కొరియర్' పత్రికలు వచ్చి జర్నలిజం మొదలైంది. 1795 లో హైదరాబాదు నిజాంను మరాఠాలు గెలవడంతో ఆంధ్ర నుంచి అనేక మంది నిపుణులు బొంబాయి వచ్చి, కామాటిపురా స్థాపనకు దారి తీసింది. 1894 లో బొంబాయి పెద్ద కరువు వచ్చింది, జనాభా తగ్గింది. 1817 లో బాజీరావు 2 ను బ్రిటీష్ సేన గెలవడంతో బొంబాయి పై ఈస్ట్ ఇండియా కంపెనీకి పూర్తి అధికారం వచ్చింది.

1822 లో ఎల్ఫిన్ స్టోన్ హైస్కూలు వచ్చింది. 1833 లో ఏసియాటిక్ సొసైటీ భవనం టౌన్ హాల్‌కు పూర్తయింది. 1835 లో ఎల్ఫిన్ స్టోన్ కాలేజి నిర్మాణం జరిగింది. 1836 లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటయింది. 1840 లో బ్యాంక్ ఆఫ్ బొంబాయి ఏర్పాటయింది. 1845 లో కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు. 1845 లో గ్రాంట్ మెడికల్ హాస్పటల్ నిర్మాణమైంది. 1852 ఆగష్టు 26న మొదటి రాజకీయ సంస్థ 'ది బోంబే అసోసియేషన్' మొదలైంది.

1853 లో ఏప్రిల్ 16న బొంబాయి, థానేల మధ్య మొట్టమొదటి రైల్వే లైను మొదలైంది. 1857 లో బొంబాయి విశ్వ విద్యాలయం ఇండియాలోనే మొదటిదిగా ఏర్పాటయింది. బోంబే షిప్పింగ్ & ఐరన్ షిప్పింగ్ కంపెనీలు వచ్చాయి. 1869 లో సూయిజ్ కాలవ ప్రారంభంతో బొంబాయిలోని సముద్ర వ్యాపారం బాగా పెరిగింది. 1870 లో బొంబాయి పోర్ట్ ట్రస్ట్ మొదలైంది. 1882 లో బొంబాయికి విద్యుత్తు వచ్చింది. 1886 లో బొంబాయి వెటర్నరీ కాలేజి వచ్చింది.

1885 డిశంబరు 28-31 మధ్య ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రధమ సమావేశం జరిగింది. 1888 లో విక్టోరియా టెర్మినస్ పూర్తయింది. 1890లలో డబ్బావాలాలు బోజనాలను ఇళ్ళ దగ్గర నుంచి ఆఫీసులకు అందించడం ప్రారంభమైంది. 1886 లో బాబూనిక్ ప్లేగు వ్యాధి సోకి వారానికి 1900 చనిపోయారు. బొంబాయిలోని సగం జనాభా 850000 మంది బయటకు వలస వెళ్ళారు.

1905 లో బెంగాల్ విభజన వల్ల వచ్చిన స్వదేశీ ఉద్యమం బొంబాయిలో సాగింది. 1908 లో తిలక్‌కు ఆరు సంవత్సరాల కారాగార శిక్ష విధించి అండమాన్ జైలులో ఉంచారు. 1910 లో కాంగ్రెస్ నాయకుడు ఫిరోజ్ షా

మెహతా 'ది బాంబే క్రానికల్' పత్రికను స్థాపించాడు. 1919 లో మొదటి టెక్స్‌టైల్ సమ్మె జరిగింది.

రౌలట్ ఉద్యమానికి బొంబాయి కేంద్రమైంది. 1920–22 మధ్య సహాయ నిరాకరణ సత్యాగ్రహం సమయంలో బొంబాయి హార్తాళ్ళతో స్థంభించింది. 1942 ఆగస్టు 7న గ్వాలియా ట్యాంక్ దగ్గర జరిగిన కాంగ్రెస్ సమావేశం క్విట్ ఇండియా తీర్మానం చేసింది. 1846 ఫిబ్రవరి 18న ఇండియన్ నావీ తిరుగుబాటు చేసింది. 15 ఆగస్టు 1947న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది.

లక్ష మంది సింధీలు పాకిస్తాన్ నుంచి బొంబాయి వచ్చారు. 1951లో బొంబాయి మొత్తం జనాభా 2339000 లు. 1 మే 1960న బొంబాయి రాజధానిగా మహారాష్ట్ర రాష్ట్రంగా, గుజరాత్‌గా బొంబాయి ప్రావిన్స్ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా ఏర్పడింది. 1972 లో 'నెహ్రూ సైన్స్ సెంటర్' వర్లీలో ఏర్పాటయింది. 1979 లో నవీ ముంబాయి ఏర్పాటు. 1982 లో దత్తా సామంత్ నాయకత్వాన కార్మిక సమ్మె. 1996 లో బొంబాయి పేరును ముంబాయిగా ముంబాదేవి దేవత పేరు మీద మార్చారు. 1996 మార్చ 4న విక్టోరియస్ టెర్మినస్‌ను ఛత్రపతి శివాజి టెర్మినల్‌గా పేరు మార్పు. 2005లో ఒకే రోజున 37 సెంటీ మీటర్ల వర్షంతో వరదలతో ముంబాయి మునిగింది. వాంకేడ్ స్టేడియంలో 2011లో క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌లో ఇండియా చాంపియన్ అయింది.

6. కోల్‌కత చరిత్ర

కలకత్తాకు 35 కి.మీ. దూరాన ఉత్తరాన ఉన్న చంద్రకేతుఘర్‌లో జరిపిన పరిశోధనల వల్ల రెండు వేల సంవత్సరాల పూర్వం నుంచి మానవ నివాసాలు ఈ ప్రాంతంలో ఉన్నట్లు ఆధారాలు లభించాయి. కోల్కత లిఖిత చరిత్ర 1690లో ఈస్ట్ ఇండియా కంపెనీ రాకతో మొదలైంది. జాబ్ చెర్నాక్ నగర స్థాపకుడని పేరుపడింది. ఈ నగరంలోకి కాలికత, గోవిందపుర, సుతనుతి గ్రామాలు కలసి కలకత్తాగా ఏర్పరిచారని కోల్కత్తా హైకోర్టు రూలింగు ఇచ్చింది.

కాలికత ఒక చేపలు పట్టే వారి గ్రామం. సూతనూతి నది పక్కన కల ఒక నేత పని వారి గ్రామం. సబర్నరాయ్ చౌదరి నాటి మొఘల్ అనుమతి పొందిన పాలకులు. 1698 లో వారి హక్కులను ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇచ్చారు. 1712 లో ఈస్ట్ ఇంఇయా కంపెనీ పోర్ట్ విలియంను హుగ్లీ నది తూర్పు గట్టు మీద నిర్మించింది. 1756 లో రక్షణ కొరకు కోటను అభివృద్ధి చేశారు. బెంగాలు నవాబు సిరాజుద్దౌలా తన ఆదేశాలను ధిక్కరించినందువల్ల విలియం కోటను ఆక్రమించి చాలా మందిని చంపాడు.

రాబర్ట్ క్లైవ్ నాయకత్వంలో కంపెనీ సేన విలియం కోటను తిరిగి స్వాధీనం చేసుకున్నది. 1765 లో బక్సారు యుద్ధం తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ వారిని బెంగాలు, బీహారు, ఒరిస్సా ఫ్రాన్సిస్‌లో పన్నులకు వసూలు దారులుగా మొఘల్ ప్రభుత్వం నియమించింది. మొఘల్‌లు నవాబు పాలనను కొనసాగించేందుకు అనుమతించారు. 1773 లో కలకత్తా ప్రెసిడెన్సీ సిటీగా ప్రకటించగా అది ఈస్ట్ ఇండియా కంపెనీకి అధికార కేంద్రమైంది.

1793 లో నవాబుల పాలన హక్కును కాదని ఈస్ట్ ఇండియా కంపెనీ కలకత్తా పాలనను తమ కంట్రోలులోకి తీసుకున్నది. 19వ శతాబ్దంలో హుగ్లీ తీరం పెరగగా అక్కడ ప్రభుత్వ భూములను గుర్తించారు. 1797–1805 మధ్య రిచర్డ్ వెల్లస్లీ కలకత్తా అభివృద్ధికి కారకుడయ్యాడు, ప్రభుత్వ భవనాలను నిర్మించాడు. ఈ రెండు శతాబ్దాల కాలంలో కలకత్తా నగరం ఓపియం వ్యాపార కేంద్రమైంది.

1837 జనాభా లెక్కల ప్రకారం కలకత్తా జనాభా 2,29,700 మంది. వీరిలో బ్రిటీషు వారు 3138 మంది మాత్రమే. రూరల్ జనాభా కలిస్తే గ్రేటర్

కలకత్తా జనాభా 406700 మంది.

1850లో కలకత్తా చౌరంఘీ, డల్హౌసిలలో బ్రిటీషు వారితో వైట్ టౌన్; ఇండియా వారితో ఉత్తర కలకత్తాలో బ్లాక్‌టౌన్ ఉండేవి. ఈ సమయంలో వస్త్ర పరిశ్రమ, జూట్ పరిశ్రమ, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులైన టెలిగ్రాఫ్, హౌరా రైల్వే స్టేషన్ ఏర్పాటయ్యాయి. బ్రిటీషు బెంగాలు సంస్కృతులు కలసిన బాబుల సంస్కృతి వచ్చింది. వారే అధికారులు, వృత్తుల వారు, పత్రికల పాఠకులు, ఇంగ్లీషు తెలిసిన వారు. వారంతా ఉన్నత కులాల వారు. 19వ శతాబ్దంలో బెంగాలు పునర్వికాసం వచ్చింది. 1883లో కలకత్తాలో 'బెంగాల్ జాతీయ మహాసభలు' జరిగాయి. ఇదే మొదటి జాతీయ సంస్థ.

1905 లో లార్డ్ కర్జన్ బెంగాలును తూర్పు, పశ్చిమ బెంగాల్‌లుగా విభజన చేయడంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది. కలకత్తా ఈ ఉద్యమ కేంద్రమైంది. బ్రిటీషు వారి మీద వ్యతిరేకత పెరిగింది. 1912 లో దీని ఫలితంగా రాజధానిని బ్రిటీషు వారు ఢిల్లీకి మార్చారు. కలకత్తాలో విప్లవ రాజకీయాలు కొనసాగాయి. 1942-44 మధ్య రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో బెంగాలు కరువు వచ్చి, లక్షలాది ప్రజలు మరణించారు. 1946 లో ముస్లిం రాష్ట్ర డిమాండు పెరగడంతో మతహింస పెరిగి 4000 మంది చనిపోయారు. భారతదేశ విభజన సమయంలో చాలమంది తూర్పు పాకిస్థాన్‌కు వలస పోయారు. పాకిస్తాన్ నుంచి నగరంలోకి వలస వచ్చారు.

1960లు 70లలో మార్క్సిస్టు మావోయిస్టు ఉద్యమాలు వచ్చాయి. 1971లో బంగ్లాదేశ్ విమోచన యుద్ధం వచ్చింది. చాలమంది బంగ్లా శరణార్థులు కలకత్తాకు వచ్చారు. 1980లలో కలకత్తాను ముంబాయి దాటి పెరిగింది. 1977-2011 మధ్య వామపక్షాలు ప్రభుత్వాలు పరిపాలించాయి. 2011లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. 2000ల నుంచి ఐటి పరిశ్రమలు, వ్యాపారం, ఉత్పత్తి పరిశ్రమలు పెరిగాయి.

కలకత్తా సగటు ఉష్ణోగ్రత 26.8^0c. సగటు వర్షపాతం 73 అంగుళాలు. తుఫానులు వల్ల నగరం ప్రభావితమవుతుంది. కాలుష్యం కలకత్తా నగర ప్రధాన సమస్య. వాతావరణ కాలుష్యం ఎక్కువ.

2011 జనాభా లెక్కల ప్రకారం 44,86,679 మంది. సెక్స్ రేషియో 1000 మంది పురుషులకు 899 మంది స్త్రీలు ఉన్నారు. అక్షరాస్యత 87%.

అనుమతులు లేని మురికి వాడలు 3500 ఉన్నాయి. 144 వార్డులు

కల కలకత్తాను కోల్కతా మున్సిపల్ కార్పోరేషన్ స్థానిక పాలన సాగిస్తుంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ కోల్కతా పోర్ట్ ట్రస్టు కలకత్తా పోర్టును నిర్వహిస్తుంది. అత్యంత పాతదైన కలకత్తా హైకోర్టు పని చేస్తుంది. కోల్కతా సబర్బన్ రైల్వే, కోల్కతా మెట్రో (1984), ఐదు రైల్వే స్టేషన్లు, బస్సులు రవాణాను నిర్వహిస్తాయి. కలకత్తా ట్రామ్ వేస్ కంపెనీ ట్రాంల ద్వారా రవాణా సాగిస్తుంది. నేతాజి సుభాష్ చంద్రబోస్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ దేశీయ, అంతర్జాతీయ రవాణాలను నిర్వహిస్తుంది.

10000ల జనాభాకు 62 హాస్పటల్ బెడ్లు ఉన్నాయి. పది వైద్య కళాశాలలు ఉన్నాయి. 1835లోనే కలకత్తా మెడికల్ కాలేజి ఏర్పాటయింది.

రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో 14 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. 1780లో ఆలియా విశ్వవిద్యాలయం నెలకొల్పబడింది. 1857లో కలకత్తా విశ్వ విద్యాలయం, 1855లో ప్రెసిడెన్సీ కాలేజి రాగా అది 2010 లో విశ్వ విద్యాలయంగా మారింది. 1961 లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, కలకత్తా; 2006 లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ లాంటివి వచ్చాయి.

అనేక పరిశోధక సంస్థలు ఇక్కడ ఉన్నాయి. నోబెల్ బహుమతులు పొందిన వారికి కలకత్తాతో సంబంధం ఉంది.

1814 లో ఇండియన్ మ్యూజియం ఏర్పాటయింది. ది నేషనల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా ఇక్కడే. సైన్స్ సిటీ ఉంది. 1780 లో 'బెంగాల్ గజెట్' తొలి భారతీయ పత్రిక.

ఆనంద బజార్ పత్రిక, వర్తమాన్, సంగబాద్ ప్రతిదిన్, ఇ సమయ్ సంగబాద్ పాత్ర, ఆజ్ కల్, దైనిక్ స్టేట్స్ మన్, గణశక్తి, పత్రికలు ఇక్కడి నుంచే. ది స్టేట్స్మన్, ది టెలిగ్రాఫర్ ప్రముఖ ఇంగ్లీషు పత్రికలు. ది టైమ్స్ ఆఫ్ ఇండియా, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఏషియన్ ఏజ్ ప్రధాన పత్రికలు.

1898లో కలకత్తా ఫుట్ బాల్ లీగ్ ఏర్పాటు, ఈడెన్ గార్డెన్స్, కలకత్తా గోల్ఫ్ క్లబ్, కలకత్తా రోయింగ్ క్లబ్ ముఖ్యమైన క్రీడల సంస్థలు.

7. ఢిల్లీ చరిత్ర

క్రీ.పూ. 2000 సంవత్సరాలకు చెందిన రంగు కుండల సంస్కృతి ఎర్రకోట సమీపంలో ఉన్నట్లు ఆధారాలు దొరికాయి. క్రీ.పూ. 1200 సంవత్సరాల కాలంలో గ్రే రంగు కుండల సంస్కృతి కల మనుషులు జీవించినట్లు ఆధారాలు లభించాయి. నారెళ్ళ, నంద్ నగరి ప్రాంతాల్లో హరప్పా సంస్కృతి ఉన్నట్లు తవ్వకాల్లో బయటపడింది.

క్రీ.శ. 1052లో అనంగ్ పాల్ తోమర్ ఢిల్లీ నగరానికి పునాది వేశాడు. 1383 లో లభించిన శిలా శాసన తోమర్లు ఈ ఢిల్లీ నిర్మాతలనే రుజువు దొరికింది. ఢిల్లీకి ఆ పేరు ఢిల్లీ అనే పేరు నుంచి వచ్చింది. గుప్త వంశానికి చెందిన కుమార గుప్త 1 (క్రీ.పూ. 320–540) కుతుబ్ మీనార్ దగ్గర గల ఐరన్ పిల్లర్‌ను నిర్మించాడు. ఆ ఐరన్ పిల్లర్‌ను 12వ శతాబ్దంలో అనంగపాల్ ఢిల్లీకి తెచ్చి స్థాపించాడు. ఎర్రకోట బురుజును కూడా ఆయనే నిర్మించాడు.

12వ శతాబ్దంలో పృధ్వీరాజ్ రాజ్యంలో భాగమైంది. 1180 లో ఎర్రకోటను రాజపుటాను రాజులైన చౌహాన్‌లు జయించారు. 1192 లో మహమ్మద్ ఘోరీ చేతిలో తరాయిన్ 2 యుద్ధంలో పృధ్వీరాజ్ ఓడిపోయాడు. రాజపుటానుల అధికారం ఉత్తర దేశాన సడలింది. ముస్లింల ఉనికి మొదలైంది.

1206 లో బానిస వంశానికి చెందిన ఢిల్లీ సుల్తానులకు ఢిల్లీ రాజధాని అయింది. ఈ బానిస వంశ స్థాపకుడు కుతుబుద్దీన్ ఐబక్ ఒక బానిస. ఈ ఐబక్ కుతుబ్ మీనార్‌ను ఆయన విజయానికి గుర్తుగా నిర్మించడం మొదలు పెట్టాడు కాని, పూర్తికాక ముందే మరణించాడు.

అక్కడే ఈయన కువ్వట్ అల్ ఇస్లాంను నిర్మించాడు. దీని నిర్మాణంలో ఉపయోగించినవి అక్కడ అంతకు ముందు ఉన్న 27 జైన ఆలయాలను విధ్వంసం చేసి కుతుబ్ కాంప్లెక్స్‌లో వాడాడని అంటారు.

బానిస వంశం అధికారాన్ని కోల్పోయాక మధ్య ఆసియా, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఖిల్జీ వంశం వారు, తుగ్లక్ వంశం వారు, సయ్యద్ వంశం వారు, లోడి వంశం వారు ఢిల్లీ రాజధానిగా పరిపాలించారు. ఈ మధ్య యుగ కాలంలో వారు అనేక కోటలను, నగరాలను ఢిల్లీలో నిర్మించారు.

1398 లో తైమూర్ ఢిల్లీ మీద దాడి చేశాడు. డిశంబర్ 15న తుగ్లక్

వంశానికి చెందిన నశీరుద్దీన్ మహమ్మద్‌ను ఓడించి తైమూర్ 18 తేదీన ఢిల్లీలోకి ప్రవేశించాడు. ఢిల్లీ నగరాన్ని నాశనం చేసి, దోచుకుని, ఒక లక్ష మంది ఐద్ధ ఖైదీలను చంపించాడు.

1526 లో మొదటి పానిపట్ యుద్ధంలో ఫర్జానా రాజు జహీరుద్దీన్ బాబర్ లోడీ వంశానికి చెందిన ఆఖరు సుల్తాన్‌ను ఓడించి మొఘల్ వంశాన్ని స్థాపించి, ఆగ్రా, లాహోర్, ఢిల్లీ నుంచి పరిపాలించారు. బాబరు, హుమాయున్‌లు తమ సామ్రాజ్యాన్ని ఆగ్రా, సిక్రి, లాహెూర్‌ల నుంచి పరిపాలించారు.

16వ శతాబ్దం మధ్య కాలంలో షేర్షా సూరి ఢిల్లీని జయించి హుమాయున్‌ను పర్షియాకు పారిపోయేట్లు చేశాడు. ఢిల్లీలో ఆరవ నగరాన్ని, పురానా ఖిల్లాను షేర్షా సూరి నిర్మించాడు. 1545 లో షేర్షా సూరి మరణించాక ఆయన కొడుకు ఇస్లాం షా పరిపాలిస్తూ ఢిల్లీని రాజధానిని చేశాడు. ఇస్లాం షా 1553 వరకు పరిపాలించాడు. అదిల్ షా సైన్యంలో హేము ప్రధాన మంత్రి అయ్యాక అనేక యుద్ధాలు చేసి తిరుగుబాటు దారులను అణచి, అక్బర్ సైన్యాల పైనా రెండు సార్లు యుద్ధం చేశాడు.

1556 అక్టోబర్ 7న అక్బర్ సైన్యాలను ఓడించి హేము ఢిల్లీ పాలకుడయ్యాడు. ఆయనకు విక్రమాదిత్య అనే బిరుదు వచ్చింది. అక్బర్ తరపున వచ్చిన భైరవ్ ఖాన్ సేనలు హేమును రెండవ పానిపట్ యుద్ధంలో ఓడించగా మరల మొఘల్ చక్రవర్తుల పాలన ఢిల్లీ మీద మొదలైంది. అక్బర్ చక్రవర్తి ఆగ్రా నుంచే ఢిల్లీని పరిపాలించాడు. 17వ శతాబ్దం మధ్యలో మొఘల్ చక్రవర్తి షాజహాన్ షాజహానాబాద్ పేరుబడ్డ నగరాన్ని ఏడవ నగరంగా ఢిల్లీలో నిర్మించి, ఎర్రకోటను అభివృద్ధి చేసి, రాజధానిని ఆగ్రా నుంచి ఢిల్లీకి మార్చాడు. అదే పురానా ఢిల్లీగా మొఘల్ చక్రవర్తుల రాజధాని అయింది అక్కడే ఆయన జమా మసీదును నిర్మించాడు. 1638 నుంచి పురానా ఢిల్లీ మొఘల్‌ల రాజధాని అయింది.

1658 లో ఔరంగజేబ్ సోదరులను చంపి, షాజహాన్‌ను జైలులో పెట్టి తనను తాను మొఘల్ చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు. 1680 తర్వాత మొఘల్ సామ్రాజ్య ప్రాభవం తగ్గుతూ వచ్చింది. మొఘల్ సామ్రాజ్యం మీద తిరుగుబాటు చేసి మరాఠాలు, జాట్లు, ఆఫ్ఘనులు, సిక్కుల వల్ల బలహీనపడింది.

1737 లో మరాఠా చక్రవర్తి బాజీరావు 1 పెద్ద సైన్యంతో ఢిల్లీ వైపు కదిలాడు. మొదటి ఢిల్లీ యుద్ధంలో మరాఠాలు మొఘల్ సైన్యాన్ని ఓడించారు.

వారు ఢిల్లీని దోచుకున్నారు.

1739 లో కర్నాల్ యుద్ధంలో పెద్ద పర్షియన్ సైన్యంతో నాదిర్ షా రావడంతో మొఘల్‌లు ఓడగా నాదిర్ షా ఢిల్లీని దోచుకున్నాడు, 30000ల మందిని చంపాడు. నాదిర్ షా విలువైన ధనరాశులతో పాటు నెమలి సింహాసనాన్ని కోహినూర్ వజ్రంతో సహా ఎత్తుకెళ్ళాడు. మహమ్మద్ షా 1 ప్రాధేయపడగా ఢిల్లీని ఆయనకు వదలి నాదిర్షా పర్ష్యాకు వెళ్ళాడు.

1752 లో మొఘల్‌లకు రక్షణగా మరాఠాలు ఒప్పందం కుదుర్చుకున్నారు. 1753లో జాట్ల నాయకుడు సూరజ్ మల్ ఢిల్లీ మీద దాడి చేసి దోచుకున్నాడు. 1757 లో అహ్మద్ షా నాల్గవ సారి ఢిల్లీ మీద దాడి చేసి, మొఘల్ చక్రవర్తిని జైల్లో పెట్టి, దోచుకున్నాడు. 1757 ఆగష్టులో మరాఠాలు మరల దాడిచేసి మూడవ పానిపట్టు యుద్ధంలో మరాఠాలను ఓడించాడు. తరవాత జరిగిన ఒప్పందంలో సట్లెజ్ నదికి తూర్పు ప్రాంతాన్ని మరాఠాలకు ఇవ్వడంతో ఢిల్లీ మరాఠాల స్వాధీనం అయింది.

1803 లో రెండవ ఆంగ్లో మరాఠా యుద్ధంలో ఈస్ట్ ఇండియా కంపెనీ సేనలు మరాఠాలను ఓడించాయి. ఆ తర్వాత ఇంగ్లీషు కంపెనీ పాలన కిందకు ఉత్తర పశ్చిమ ప్రావిన్స్‌కు ఢిల్లీ కేంద్రమైంది.

మీరట్‌లో మొదలైన సిపాయిల తిరుగుబాటు దారులు ఢిల్లీ వచ్చి, గెలిచి, బహుదూర్ షాను చక్రవర్తిగా మే 11, 1857న ప్రకటించారు.

1857 జూన్ 8న బ్రిటీషు వారు ఢిల్లీని స్వాధీనం చేసుకున్నారు. సిపాయిల తిరుగుబాటు తర్వాత ఢిల్లీ బ్రిటీషు రాణి పాలనలోకి వెళ్ళింది.

1911 లో బ్రిటీషు రాజు కింగ్ జార్జి 5 పట్టాభిషేకం జరిగిన సందర్భాన రాజధానుని కలకత్తా నుంచి ఢిల్లీకి మార్చుతామని ప్రకటించారు. బ్రిటీషు ఆర్కిటెక్స్ ఎడ్విన్ లుటీన్స్ డిజైను ప్రకారం 1931లో న్యూ ఢిల్లీ నిర్మాణం పూర్తయింది. 1912లోనే రాజధానిగా ఢిల్లీ మారింది.

1962-1981 మధ్య ఢిల్లీ డెవలప్‌మెంట్ అధారిటీ ఢిల్లీ అభివృద్ధికి 20 సంవత్సరాల ప్రణాళికను అమలు చేసింది. రామకృష్ణాపురంలో ఇంద్రప్రస్థ ఎస్టేట్‌ను రూపొందించారు.

1990ల నుంచి ఢిల్లీ ఇంటర్నేషనల్ కార్పోరేషన్ & ఫైనాన్సియల్ నెట్‌వర్క్‌కు ఒక కేంద్రం అయింది. 20వ శతాబ్దం ప్రారంభంలోనే కాటన్ జిన్నింగ్, స్పిన్నింగ్, వీవింగ్ పరిశ్రమలు వచ్చాయి. షుగర్ కేన్, ఆయిల్

ప్రెస్సింగు పరిశ్రమలు వచ్చాయి. ఇంజినీరింగ్ వస్తువులు, ఆటోమొబైల్ విడి భాగాలు, యంత్రాలు, ఎలక్ట్రికల్ వస్తువుల పరిశ్రమలు వచ్చాయి.

ఢిల్లీలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యాలయం, నేషనల్ మ్యూజియం, క్రాఫ్ట్స్ మ్యూజియం వచ్చాయి.

1952 నుంచి ఢిల్లీ సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ కిందకు వెళ్ళింది. 1958లో అర్బన్ & రూరల్ విభాగాలు వచ్చాయి.

1991 నుంచి నేషనల్ క్యాపిటల్ ప్రాంతం అయింది. 200 గ్రామాలు ఢిల్లీలో భాగమయ్యాయి.

నేషనల్ క్యాపిటల్ రీజియన్ అయింది. మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ, న్యూ ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ పాలక సంస్థలు.

1920లో జామియా మిలియా ఇస్లామియా, 1922 లో యూనివర్శిటీ ఆఫ్ ఢిల్లీ, 1969లో జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, 1956లో ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, 1959లో ఐ.ఐ.టి., 1985లో ఇందిరా గాంధీ నేషనల్ యూనివర్శిటీ, ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ వచ్చాయి.

ఫిరోజ్ షా కోట్లా మైదానం, రాజఘాట్, శాంతి వనం, విజయ ఘాట్ సమాధులు వచ్చాయి.

700–1000 అడుగుల ఎత్తులో ఢిల్లీ ఉంటుంది. వర్షాకాలం మినహా పడమటి గాలుల వల్ల పొడి వాతావరణం ఉంటుంది. సాధారణ ఉష్ణోగ్రతలు $37–25^{0}$c మధ్య ఉంటుంది. సాధారణ వర్షపాతం 23 అంగుళాలు.

8. మద్రాసు చరిత్ర

మద్రాసును చెన్నైగా మార్చారు. పెన్నా నదికి, పొన్నయార్ నదికి మధ్య ఉండే ప్రదేశాన్ని తొండ మండలం అనే వారు. క్రీ.పూ. 2వ శతాబ్దంలో తొండ మండలాన్ని చోళ వంశజుడైన తొండమన్ ఇలం తిరియన్ అనే రాజు పరిపాలించాడు. తర్వాత చోళరాజు ఇలం కిల్లి పరిపాలించాడు.

క్రీ.పూ. 1వ శతాబ్దంలో ఈ ప్రాంతాన్ని చోళులు పరిపాలించేప్పుడు దీని రాజధాని కాంచీపురం. ఆంధ్ర శాతవాహనులు దాడి చేసి ఈ ప్రాంతాన్ని ఆక్రమించడంతో అది శాతవాహనుల ఏలుబడిలోకి వచ్చింది.

3వ శతాబ్దంలో కాంచీపురంను బొప్పస్వామి పరిపాలించిన తర్వాత పల్లవులు స్వతంత్ర రాజులు కావడంతో ఈ ప్రాంతం పల్లవుల కిందకు వెళ్ళింది. పల్లవులు 9వ శతాబ్దం వరకు పాలించారు.

879లో పల్లవులను ఆదిత్య నాయకత్వాన చోళులు ఆక్రమించారు. 1264లో చోళులను ఓడించి పాండ్యులు రాజ్యాధికారంలోకి వచ్చారు.

మద్రాసన్ అనే చేపలు పట్టుకునే వారి పెద్ద పేరు మీదుగా దీనికి మద్రాస్ అనే పేరు వచ్చింది. రెండు వేల సంవత్సరాల క్రితం మద్రాసుకు పేరు “పులియూర్ కొట్టమ్”.

1630 ప్రాంతాల్లో మద్రాసు ప్రాంతం చంద్రగిరి రాజధానిగా పరిపాలిస్తున్న విజయనగర సామ్రాజ్యంలో భాగం. ఈ ప్రాంతం నాయక రాజుల ఏలుబడిలో ఉండేది.

1639 ఆగష్టు 20వ తేదీన ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున ఫ్రాన్సిస్ డే, మద్రాసు ప్రాంత రాజు దామర్ల వెంకటాద్రి నాయకుడు కలసి, చంద్రగిరి వెళ్ళి విజయనగర చక్రవర్తి పెద వెంకటరాయను కలిసి, మద్రాసు ప్రాంతంలో చిన్న భూభాగంలో ఫ్యాక్టరీని, వేర్ హౌస్‌ను నిర్మించుకునేందుకు అనుమతి పొందారు.

22 ఆగష్టు 1639న కూవం నదికి, ఎగ్ మోర్ నదులు సముద్రంలో కలిసే చోట చిన్న భూభాగాన్ని చక్రవర్తి నుంచి అనుమతితో ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇచ్చారు. ఇక్కడ బ్రిటీషు వారు సేంట్ జార్జి కోటను కట్టారు. అక్కడే ఫ్యాక్టరీ కార్మికులు, యూరోపియన్‌లు ఉండేవారు. ఆ తర్వాత చుట్టూ ఉన్న

గ్రామాలతో పాటు ముదిరిసా పట్నంను కలుపుకున్నారు. అలా మద్రాసు అనే పేరు ఆ ప్రాంతం మొత్తానికి వచ్చింది. కాని, స్వతంత్ర్యానంతరం తమిళనాడు ప్రభుత్వం మద్రాసును చెన్నైగా చెన్నప్ప నాయకుడు పేరు మీద మార్చింది.

1640 ఫిబ్రవరి 20న మద్రాసులో బ్రిటీషు వారు అక్కడ సెటిల్ అయ్యారు. ఫ్రాన్సిస్ డే, ఆండ్రూ కొగన్‌లు మద్రాసు స్థాపకులు. 1640 ఏప్రిల్ 23న సేంట్ జార్జి కోటను కట్టడం మొదలు పెట్టారు. 1646 లో అక్కడ జనాభా 19000 మంది అయ్యారు. పోర్చుగీసు వారు, డచ్చి వారు అక్కడకు చేరారు. తెల్లవారు ఉండే ప్రాంతం వైట్ టౌన్ గాను, ఇండియనులు ఉండే ప్రాంతం బ్లాక్ టౌన్‌గానూ పిలవబడేవి.

1646 లో గోల్కొండ సేనలు మిర్ జుమ్లా నాయకత్వంలో మద్రాసును ఆక్రమించాయి. 1674 లో మద్రాసులో 50000 మంది ఉండేవారు.

1687 లో ఢిల్లీ మొఘల్ చక్రవర్తులు బ్రిటీషు వారికి రక్షణ కల్పించి కొత్తగా బ్రిటీషు వారికి అనుమతులు ఇచ్చారు. 1693 లో మద్రాసు కార్పోరేషన్ చేస్తూ ఒక మేయర్‌ను నియమించారు. 1746 లో ఫ్రెంచి వారు ఆక్రమించారు. 1749 లో బ్రిటీషు వారు తిరిగి ఆక్రమించారు. 1767 లో ఆంగ్లో మైసూర్ యుద్ధ సమయంలో హైదర్ ఆలీ పెద్ద ఎత్తున దాడి చేశాడు. తర్వాత బ్రిటీష్ వారు కోటను పటిష్టం చేయగా ఈనాటి సెయింట్ జార్జి కోట రూపొందింది.

18వ శతాబ్దంలో మద్రాసు ఒక నౌకా స్థావరంగా, అధికార పాలన కేంద్రంగా కొనసాగి దక్షిణ భారతదేశంలో బ్రిటీషు స్థావరాలకు అధికార కేంద్రం అయింది. హైదర్ ఆలితో, ఆయన కొడుకు టిప్పు సుల్తాన్‌తో యుద్ధాలు చేసి దక్షిణ భారతదేశం మీద పట్టు బ్రిటీషువారు సాధించగా మద్రాసు పెరిగింది.

థామస్ ప్యారీ, జాన్ బిన్నీ, స్పెన్సర్ లాంటి వారు కంపెనీలను స్థాపించి వ్యాపారాలు చేశారు. ఇతర కంపెనీలు అనుసరించాయి.

1877–78 లో మద్రాసు రాష్ట్రం అంతటా పెద్ద కరువు వచ్చి 40 లక్షల మంది చనిపోయారు.

1836 లో మద్రాస్ చాంబర్ ఆఫ్ కామర్స్ నెలకొల్పబడింది. 1856లో మద్రాస్ ట్రేడ్స్ అసోసియేషన్ స్థాపన జరిగింది. 1920లో మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ స్థాపన జరిగింది.

చెట్టియార్ మర్చంట్సు ఇండియన్ బ్యాంకును స్థాపించారు. స్వాతంత్ర్యం అనంతరం మద్రాసు రాష్ట్ర రాజధానిగా మద్రాసు అయింది. 1968 లో రాష్ట్రం

పేరును తమిళనాడుగా మార్చారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో 1953 లో ఆంధ్ర జిల్లాలు ఆంధ్ర రాష్ట్రంగా విడిపోయాయి. దేశంలోని వివిధ ప్రాంతాల వారు మద్రాసులో సెటిల్‌కావడం వలన మద్రాసు ఒక కాస్మోపాలిటన్ నగరంగా పెరిగింది.

1965 నుంచి 67 వరకు మద్రాసు నగరం హిందీ భాష వ్యతిరేక ఉద్యమానికి కేంద్రమైంది. 1996 లో మద్రాసు పేరును చెన్నైగా మార్చారు.

ఈనాడు మద్రాసు వ్యాపార కేంద్రంగా, పారిశ్రామిక కేంద్రంగా, సాంస్కృతిక కేంద్రంగా, ఆటోమొబైల్ వ్యాపార కేంద్రంగా, సినీ పరిశ్రమ కేంద్రంగా, ఐటి కేంద్రంగా ఎదిగింది. యునెస్కో వారు తమ క్రియేటివ్ సిటీస్ నెట్ వర్క్‌లో భాగం చేశారు.

పెరియార్ నడిపిన స్వాభిమాన ఉద్యమ ఫలితంగా ఈనాడు డి.యం.కె.; ఏ.ఐ.డి.యం.కె.లు రాజకీయ అధికారాన్ని పంచుకుంటున్నాయి.

9. మచిలీపట్నం చరిత్ర

క్రీ.పూ. 3వ శతాబ్దంలో శాతవాహనుల కాలంలో ఈ ఊరు ఉంది. టాలమి అనే చరిత్రకారుడి ప్రకారం దీని పేరు క్రీ.పూ. 1వ శతాబ్దంలో "మెయిసోలోస్". మస్లిన్ గుడ్డకు ఆ పేరు ఈ ఊరి పేరుతోనే వచ్చింది. గ్రీకులు ఈ ఓడరేవు ద్వారా వ్యాపారం చేశారు. బుద్ధిస్టు తవ్వకాల్లో రోమన్ నాణాలు బయటపడ్డాయి.

ఈ ఓడరేవుకు 17వ శతాబ్దంలో మసులీ పట్నం, మసులీ పటం, మాసులా, బందర్ అనే పేర్లు కలవు. 16వ శతాబ్దం నుంచి యూరోపియన్లు ఇక్కడకు వచ్చారు. 17వ శతాబ్దంలో పోర్చుగీసు, బ్రిటీష్, డచ్, ఫ్రెంచ్ వారు ఈ రేవు ద్వారా వ్యాపారం చేశారు. వజ్రాలు, బట్టలు ఎగుమతులు ఎక్కువ సాగాయి. కాపర్ నాణాల ముద్రణ జరిగింది.

బ్లాక్ ప్రింటింగు ద్వారా కలంకారి ప్రింటింగుకు మంచి పేరు. ఇవి అమెరికా, ఆసియా దేశాలకు ఎగుమతి అవతాయి.

1859 లో మద్రాసు రాష్ట్రంలో కృష్ణాజిల్లా ఏర్పాటు జరిగినప్పుడు ఈ మచిలీపట్నం జిల్లా కేంద్రమైంది. 1864 లో పోర్ట్‌కు డామేజి అయింది.

14వ శతాబ్దంలో మచిలీ పట్నం నగర నిర్మాణం మొదలైంది. 1977లో తుఫాను వల్ల దివిసీమ మునిగి ఈ ప్రాంతంలో 10000 మంది మరణించారు. 1911 జనాభా లెక్కల ప్రకారం జనాభా 169892 మంది. 1000 మంది పురుషులకు 1031 మంది స్త్రీలు ఉన్నారు. అక్షరాస్యత 83.32%. నౌకా నిర్మాణం, చేపల వేట ప్రధానం.

1871లో జనాభా 36188 మంది నుంచి, 1931లో 56928 కి, 1961లో 101417 కి, 2011లో 169892కి జనాభా పెరిగింది.

స్వాతంత్ర్య పోరాట కాలంలో "కృష్ణా" పత్రిక ఇక్కడ నుంచే ముట్నూరు కృష్ణారావు నడిపారు. రఘుపతి వెంకటరత్నం నాయుడు ఇక్కడి వారే.

2004లో "హై కెపాసిటీ ఎస్ బ్యాండ్ డోప్లర్ సైక్లోన్ వార్నింగ్ సెంటరు"ను జర్మనీ కంపెనీ సహకారంతో నెలకొల్పారు.

2019 ఫిబ్రవరి 7న ప్రభుత్వం "డీప్ సీ పోర్ట్" నిర్మాణాన్ని మొదలు పెట్టింది.

10. భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర

1498 లో వాస్కోడిగామా కేరళలోని కాలికట్ దగ్గర మసాలాల వ్యాపారం కొరకు దిగాడు. 1613 లో సూరత్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు వ్యాపార కేంద్రాన్ని స్థాపించారు. 16, 17 శతాబ్దాలలో డచ్ వారిని, పోర్చుగీసు వారిని ఓడించి, ఫ్రెంచి వారితో తలపడుతున్నారు.

18వ శతాబ్దంలో ఢిల్లీ రాజధానిగా ఏలుతున్న మొగల్ సామ్రాజ్యం పతనం కావడం వల్ల ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి భారత్‌లో అధికారం పొందేందుకు, రాజకీయాలు కలసి వచ్చాయి.

1757 లో ప్లాసీ యుద్ధంలో రాబర్ట్ క్లైవు బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి బెంగాల్ మీద పట్టు సాధించాడు.

బెంగాల్, బీహార్, మిద్నపూర్‌లలో బ్రిటీషు కంపెనీకి పట్టు పెరిగింది. టిప్పు సుల్తాన్ ఓటమి, హత్య తర్వాత దక్షిణ భారత దేశంలో బ్రిటీషు వారికి పట్టు పెరిగింది. మరాఠాల మీద వరస యుద్ధాలలో మరాఠా సామ్రాజ్యాన్ని 1820 ప్రాంతాల్లో కలుపుకున్నారు.

1788 లో హైదరాబాదు నవాబు ఆంధ్ర సర్కారు జిల్లాలను బ్రిటీషు వారికి స్వాధీనం చేశాడు. 1849 లో పంజాబ్‌ను ఆంగ్లో సిక్కు యుద్ధాలలో సిక్కులను ఓడించి కలుపుకున్నారు.

1857 లో బ్రిటీషు కంపెనీ పాలనకు వ్యతిరేకంగా, డల్హౌసీ పాలక చర్యలకు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటు వచ్చింది.

10 మే 1857న మీరట్‌లో మొదలైన తిరుగుబాటు దారులు ఢిల్లీకి చేరి బహుదూర్ షాను చక్రవర్తిగా ప్రకటించారు.

20 సెప్టెంబరు 1857న బ్రిటీషు సైన్యం ఢిల్లీని తిరిగి స్వాధీనం చేసుకుంది. 17 జూన్ 1858న ఝాన్సీ లక్ష్మీబాయి యుద్ధంలో పోరాడుతూ చనిపోయింది. 1859 వరకు తాంతియా తోపే తిరుగుబాటును కొనసాగించాడు.

1858 నుంచి బ్రిటీష్ ప్రభుత్వ పాలనలోకి ఇండియా వెళ్ళింది. ఈస్ట్ ఇండియా పాలన అంతమైంది. ఇండియాలో అధికారికంగా వైస్ రాయ్ పాలన

మొదలైంది. బహుదూర్ షా రంగూన్ జైలులో 1862 లో మరణించాడు. 1876 లో దాదాబాయి నౌరోజి ఏ.ఓ.హ్యూమ్ సలహా మేరకు 'ఈస్ట్ ఇండియా అసోసియేషన్'ను ప్రారంభించాడు. 1885 లో 72 మంది ప్రతినిధులు బొంబాయిలో పాల్గొని 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్'ను స్థాపించారు. ఏ.ఓ.హ్యూమ్ దానికి సహకరించాడు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పౌర హక్కుల కొరకు, ప్రభుత్వంలో అవకాశాల కొరకు విజ్ఞప్తులు చేయడం మొదలు పెట్టింది.

1906 కు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అఖిల భారత సంస్థగా పెరిగింది. 1875 లో సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలీఘర్‌లో 'ఓరియెంటల్ కాలేజి' పెట్టగా అది 1920 'ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం'గా మారింది. ఆధునిక జ్ఞానాన్ని ముస్లిం యువకులకు అందించడం దాని కర్తవ్యం. దాదాబాయి నౌరోజి హౌస్ ఆఫ్ కామన్స్‌కు పోటీ చేసి గెలుపొందాడు.

బాలగంగాధర్ తిలక్ "స్వరాజ్యం నా జన్మ హక్కు" అని నినదించాడు. 1905 లో లార్డ్ కర్జన్ బెంగాల్ విభజన చేశాడు. స్వదేశీ ఉద్యమం మొదలైంది. భూపేంద్రనాథ్ గుప్తా, బిపిన్ చంద్రపాల్, జుగంతర్, సంధ్యలు స్వదేశీ ఉద్యమలో క్రియాశీలపాత్ర పోషించారు.

అనుశీలన సమితి, జుగంతర్ పార్టీలు సాయుధ పోరాటం వైపు సాగాయి. 1906 లో ఢాకాలో ఆల్ ఇండియన్ ముస్లిం లీగ్ స్థాపన జరిగింది. 1907 లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ చీలి, రెండు భాగాలు అయింది. గోపాల కృష్ణ గోఖలే నాయకత్వాన మిత వాదులు, తిలక్ నాయకత్వాన అతివాదులు చీలారు. తిలక్ నాయకత్వాన బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ బయటకు నడిచారు.

1913 లో గదర్ పార్టీ ఏర్పాటై తీవ్రవాదాన్ని ఆచరణలో పెట్టింది. స్వరాజ్య పార్టీ మొదలైంది. 1915 జనవరి 1న కరంచంద్ గాంధీ దక్షిణ ఆఫ్రికా నుంచి ఇండియాకు వచ్చాడు. 1916 జూన్‌లో అనుశీలన సమితిలో క్రియాశీలంగా పని చేసిన యం.యన్.రాయ్ అమెరికా చేరాడు.

1916 లో జిన్నా కాంగ్రెస్‌లోనే ఉన్నాడు. 1914-1918 మధ్య మొదటి ప్రపంచ యుద్ధంలో కాంగ్రెస్ బ్రిటిష్ వారికి మద్ధతుగా నిలిచింది.

1917 లో మాంటేగ్ నాయకత్వాన ఏర్పాటైన కమిటి రిపోర్ట్ ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1919 వచ్చింది.

రౌలట్ చట్టానికి వ్యతిరేకత ప్రబలింది. 13 ఏప్రిల్ 1919న అమృతసర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో రౌలట్ చట్టానికి నిరసన సమావేశం జరిగింది. బహిరంగ సభలను నిషేధించినదనే సాకుతో జనరల్ డయ్యర్ సభికుల మీద కాల్పులు జరిపాడు. ఉన్న ఒకే ఒక ద్వారాన్ని మూసి వేయించాడు. ఎత్తైన ప్రహరీ. ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 మంది ఆ కాల్పుల్లో మరణించారు.

గాంధీ నాయకత్వాన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 1920–22 మధ్య సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభించింది. ఖద్దరు ధారణ మొదలైంది. బ్రిటీషు విద్యా సంస్థల బహిష్కరణ మొదలైంది. ప్రభుత్వ ఉద్యోగుల రాజీనామాలకు విజ్ఞప్తి చేశారు. బ్రిటీషు వారి గౌరవ బిరుదులు వెనక్కు ఇవ్వమన్నారు. చౌరీ చౌరా ఘటనలో పోలీసుల మీద దాడి చేయడంతో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని గాంధీ నిలిపి వేశాడు.

గాంధీని 1920 లో అరెస్టు చేసి 1922 లో విడుదల చేశారు. గాంధీ అహ్మదాబాదు దగ్గర సబర్మతి నది ఒడ్డున 'సబర్మతి ఆశ్రమం'ను పెట్టాడు. 'యంగ్ ఇండియా' పత్రికను స్థాపించాడు. మౌలానా ఆజాద్, సి.రాజగోపాలచారి లాంటి నాయకులు వచ్చారు.

1920లలో స్వరాజ్య పార్టీ, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పని చేస్తున్నాయి. 1920–22 మధ్య అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజలను చైతన్యవంతం చేసి తిరుగుబాటు చేశాడు. 1927 లో అంబేద్కర్ మనుస్మృతిని ధిక్కరించి తగలపెట్టాడు.

1928 లో బొంబాయిలో ఆల్ పార్టీ కాంగ్రెస్ సమావేశం జరిగింది. మోతిలాల్ నెహ్రూ రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాడు.

1928 లో కలకత్తాలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ఇండియాకు డొమినియన్ స్టేటస్‌కు డిమాండు చేసింది.

1928 డిశంబరులో లాహొూర్‌లో నెహ్రూ అధ్యక్షతన జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశం "పూర్ణ స్వరాజ్"ను డిమాండు చేసింది. 1930 జనవరి 26 కు పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వాలని డిమాండు పెట్టింది.

1930 లో భారత హేతువాద సంఘం స్థాపన బొంబాయిలో జరిగింది.

1930 లో యం.యన్.రాయ్ యూరప్ నుంచి ఇండియాకు వచ్చి అజ్ఞాతవాసంలో ఉన్నాడు.

1931 మార్చిలో గాంధీ - ఇర్విన్ ఒప్పందం జరిగి రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేస్తామన్నారు. భగత సింగ్, ఆయన మిత్రులకు ఉరి శిక్ష పడినందువల్ల వారి ప్రస్తావన తేలేదు. 1931 మార్చి 23న భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురులను ఉరి తీశారు.

1930 లలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు కాంగ్రెస్‌లోనే పని చేశారు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా యాక్ట్ 1935ను బ్రిటిష్ ప్రభుత్వం చేసింది.

1936 నవంబరులో ఆరేళ్ళ జైలు శిక్ష అనంతరం యం.యన్.రాయ్ విడుదలై కాంగ్రెస్‌లో చేరి, తన అనుయాయుల్ని చేరమన్నాడు.

1937 లో రాష్ట్రాలకు ఎన్నికలు జరగగా కాంగ్రెస్ ఎక్కువ స్థానాలను గెలిచింది. 1938 లో రెండవ ప్రపంచ యుద్ధంలో ఇండియా కూడా చేరినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాంగ్రెస్ తమ ప్రభుత్వాలకు రాజీనామాలు ఇచ్చింది. సైన్యం బ్రిటీషు వారికి పని చేసింది.

1938–39 లో సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనా గాంధీ సహాయ నిరాకరణ వల్ల రాజీనామా చేసి ఫార్వార్డ్ బ్లాక్‌ను స్థాపించాడు.

1940 లో కాంగ్రెస్ యుద్ధ పాలసి నచ్చని యం.యన్.రాయ్ కాంగ్రెస్‌ను వీడి రాడికల్ డెమోక్రటిక్ పార్టీని స్థాపించాడు, ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం చేశాడు.

1942 ఆగష్టు 8న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ బొంబాయిలో సమావేశమై "క్విట్ ఇండియా" ఉద్యమానికి పిలుపును ఇచ్చింది. హిందూ మహాసభ, దాని విభాగాలు ఉద్యమంలో భాగస్వాములు కాలేదు. పాఠశాలలను బహిష్కరించమని, ఉద్యోగాలు వదలమని కాంగ్రెస్ పిలుపు ఇచ్చింది. "డు ఆర్ డై" నినాదమైంది.

క్రిప్స్ మిషన్ వచ్చింది. 1946 ఫిబ్రవరి 18న బొంబాయిలో రాయల్ ఇండియన్ నావీ సైన్యం తిరుగుబాటు చేసింది. 78 ఓడలు, 20 ఓడరేవుల్లోని అధికార వ్యవస్థలు, 20000 మంది సైనికులు తిరుగుబాటులో పాల్గొన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో ఇంగ్లాండు గెలిచినా ఆర్థికంగా చాలా నష్టపోయింది. అమెరికా మీద ఆధారపడవలసి వచ్చింది. ఇండియాలో వ్యాపారానికి గండిపడి అమెరికా ఆధిపత్యం పెరిగింది. బ్రిటీషు వారు తమ వలసలను నిలుపుకోలేని స్థితి వచ్చింది.

1947 మార్చి 3న లార్డ్ మౌంట్ బాటన్ ఇండియాను భారత్, పాకిస్థాన్‌లుగా విభజిస్తామని ప్రకటించాడు.

1947 ఆగష్టు 14 రాత్రి 11.57కు పాకిస్తాన్‌కు స్వతంత్ర్యం ప్రకటించారు. ఆ తర్వాత రాత్రి 12.02 నిమిషాలకు భారత్‌కు స్వాతంత్ర్య ప్రకటన చేశారు. సర్వ సత్తాక ప్రజాస్వామ్య దేశంగా భారత్ స్వతంత్ర్యం పొందింది. జవహర్ లాల్ నెహ్రూ తొలి ప్రధానిగా ప్రమాణం చేశాడు.

1948 లో సి.రాజగోపాలచారి మౌంట్ బాటన్ నుంచి అధికారాన్ని పొందాడు. 565 స్వతంత్ర రాజ్యాలు భారత్‌లో విలీనమయ్యాయి. జునాగడ్, హైదరాబాదు తర్వాత కలుపుకున్నారు. రాజ్యాంగ రచనా సంఘు ఛైర్మన్‌గా డా॥ బి.ఆర్. అంబేద్కర్ బాధ్యత తీసుకున్నాడు. 1949, నవంబరు 26కి రాజ్యాంగ రచన పూర్తయింది. 1950 జనవరి 26 న నూతన రాజ్యాంగ అమలుతో భారత్ రిపబ్లిక్‌గా అవతరించింది.

11. భారతదేశ చరిత్ర

(1900 - 2025)

1900 జీన్స్‌ను కనుగొన్నారు.

1905 ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

1905 బెంగాల్ విభజన జరిగి రెండు ముక్కలు చేశారు. స్వదేశీ ఉద్యమం వచ్చింది.

1905 రష్యాలో విప్లవం విఫలమైంది.

1910 త్రిపురనేని రామస్వామి పద్య నాటకాలను రాయడం మొదలు పెట్టాడు.

1912 రవీంద్రనాధ్ టాగోర్‌కి సాహిత్యంలో నోబెల్ బహుమతి వచ్చింది.

1914 రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది.

1915 ఐన్‌స్టీన్ సాధారణ సాపేక్ష సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

1915 మోహన్ దాస్ కరంచంద్ గాంధీ దక్షిణ ఆఫ్రికా నుంచి ఇండియాకు వచ్చాడు.

1916 యం.యన్.రాయ్ అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఓడ నుండి దిగాడు.

1917 రష్యాలో అక్టోబర్‌లో శ్రామిక విప్లవం బొల్షివిక్‌ల నాయకత్వంలో వచ్చింది.

1918 యం.యన్.రాయ్ మెక్సికో లోకి చేరిక.

1918 మొదటి ప్రపంచ యుద్ధం ముగిసింది.

1919 జలియన్ వాలా భాగ్‌లో డయ్యర్ హత్యాకాండ. 1000 మంది మరణం.

1919 సంపూర్ణ సూర్యగ్రహణం సమయంలో సాపేక్ష సిద్ధాంతానికి రుజువు.

1920 యం.యన్.రాయ్ మాస్కో నగరంలో.

1920 కాంగ్రెస్ సహాయ నిరాకరణ ఉద్యమం.

1921 ఐన్‌స్టీన్‌కు నోబెల్ పురస్కారం.

1922 సహాయ నిరాకరణ ఉద్యమం ఆపివేత.

1927 కాంగ్రెస్ సమావేశాల్లో సంపూర్ణ స్వరాజ్య సాధనకు డిమాండు ఆమోదం.

1927 అంబేద్కర్ మనుస్మృతి దహనం.
1928 యం.యన్.రాయ్ కొమింటర్న్ నుంచి బయటకు.
1930 యం.యన్.రాయ్ ఇండియాకు రాక.
1930 ఉప్పు సత్యాగ్రహం.
1931 భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురుల ఉరితీత.
1931 బొంబాయిలో భారత హేతువాద సంఘం ప్రారంభం.
1931 యం.యన్.రాయ్ జైలులోకి.
1933 హిట్లర్ నాజీ పార్టీ లీడర్‌గా ఎదుగుదల.
1934 హిట్లర్ జర్మనీకి ఛైర్మన్‌గా అధికారంలోకి.
1935 ఇండియా యాక్ట్ ఆమోదం.
1936 పెద్ద గాలివాన.
1936 యం.యన్.రాయ్ జైలు నుంచి విడుదల.
1936 యం.యన్.రాయ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరిక.
1938 రెండవ ప్రపంచ యుద్ధం మొదలు.
1940 యం.యన్.రాయ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత రాడికల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపన.
1942 క్విట్ ఇండియా ఉద్యమం మొదలు.
1943 కవిరాజు త్రిపురనేని మరణం.
1943 రావిపూడి తమ స్వగ్రామం 'నాగండ్లలో కవిరాజాశ్రమం' స్థాపన.
1945 హిట్లర్ ఆత్మహత్య.
1946 యం.యన్.రాయ్ రాడికల్ డెమోక్రటిక్ సూత్రాల ప్రతిపాదన.
1947 భారతదేశం స్వతంత్రదేశంగా అవతరణ.
1947 జవహర్లాల్ నెహ్రూ తొలి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం.
1948 గాంధీ హత్య.
1948 యం.యన్.రాయ్ స్థాపించిన రాడికల్ డెమోక్రటిక్ పార్టీ రద్దు, రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమం ప్రారంభం.
1949 చైనాలో ఛైర్మన్ మావో నాయకత్వంలో విప్లవ ప్రభుత్వ స్థాపన.

1949 మద్రాసులో ఎస్.రామనాధన్ ఆధ్వర్యంలో భారత హేతువాద సంఘ పునర్వ్యవస్థీకరణ.

1950 అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలు.

1952 తొలి సాధారణ ఎన్నికలు.

1952 స్టాన్లీ మిల్లర్ ప్రయోగం.

1952 తెనాలిలో ఆవుల గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యాన భారత హేతువాద సంఘ మహాసభలు.

1954 యం.యన్.రాయ్ మరణం.

1955 ఐన్‌స్టీన్ మరణం.

1956 అంబేద్కర్ మరణం.

1957 కేరళలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం సాధారణ ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చింది.

1962 చైనాతో యుద్ధం.

1962 ఎలెన్ రాయ్ హత్య.

1964 నెహ్రూ మరణం.

1968 ఇందిరా గాంధీ ప్రధానిగా.

1969 జై తెలంగాణ ఉద్యమం.

1972 బంగ్లాదేశ్ అవతరణ.

1972 జై ఆంధ్ర ఉద్యమం.

1973 పెరియార్ రామస్వామి మరణం.

1975 ఎమర్జెన్సీ విధింపు.

1977 జనతా పార్టీ అధికారంలోకి, ప్రధానిగా మురార్జీ దేశాయ్.

1979 ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ స్థాపన.

1980 ఇందిర గెలుపు.

1982 రావిపూడి “హేతువాది” పత్రిక స్థాపన.

1983 యన్.టీ.ఆర్. ముఖ్యమంత్రిగా ప్రమాణం.

1983 శ్రీశ్రీ మరణం.

1984 ఇందిర హత్య.

1987 యం.యన్.రాయ్, త్రిపురనేని శత జయంతుల నిర్వహణ.
1991 ఇంకొల్లులో రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ స్థాపన.
1991 పి.వి. ప్రధానిగా ఆర్థిక సంస్కరణలు.
1992 బాబ్రీ మసీదు కూల్చివేత.
1993 హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ మహాసభలు, అధ్యయన తరగతులు.
1999 బొంబాయిలో ఐ.హెచ్.ఇ.యు. అంతర్జాతీయ కాంగ్రెస్ నిర్వహణ.
2004 ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ రజితోత్సవాల నిర్వహణ ఒంగోలులో.
2006 కేరళలోని తిరువనంతపురంలో భారత హేతువాద సంఘ ప్లాటినం జూబిలీ నిర్వహణ.
2007 'హేతువాది' పత్రిక రజతోత్సవాల నిర్వహణ ఇంకొల్లులో.
2010 భారత హేతువాద సంఘ, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ మహాసభలు, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లు వార్షికోత్సవం ఇంకొల్లులో.
2014 ఆంధ్రప్రదేశ్ విభజన, తెలంగాణ ఏర్పాటు.
2014 సాధారణ ఎన్నికల్లో బి.జె.పి. గెలుపు.
2014 తెలంగాణలో కె.సి.ఆర్. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రులుగా ఎన్నిక.
2019 ఏ.పి. ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నిక.
2019 చైనాలో ప్రమాదకర కొరోనా మొదలు.
2020 ప్రపంచ వ్యాపితంగా లక్షలాది మంది కొరోనాతో మృతి.
2021 ఇంకొల్లులో రావిపూడి 100వ పుట్టినరోజు నిర్వహణ.
2021 కొరోనాకు టీకాలు వేయడం మొదలు.
2022 భారత హేతువాద సంఘం, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ మహాసభలు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లులో.
2023 జనవరి 21న భారత హేతువాద సంఘ ఛైర్మన్, హేతువాది మాసపత్రిక ఎడిటర్ రావిపూడి వెంకటాద్రి మరణం.
2024 బాపట్లలో భారత హేతువాద సంఘం, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ మహాసభల నిర్వహణ.

హేమా పబ్లికేషన్స్, సెల్ : 98499 35117
రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లు, 523 167, బాపట్ల జిల్లా.

రావిపూడి రచనల సంపుటాలు

సంపుటం పేరు	పేజీలు	వెల	బౌండు
1. హేతువాదం	350	రు. 350/-	-
2. హ్యూమనిజం	492	రు. 500/-	-
3. నాస్తికత్వం	393	రు. 400/-	రు. 500/-
4. మార్క్సిజం	479	రు. 500/-	రు. 600/-
5. ఔనా; వేదంలో అన్నీ ఉన్నాయా?	196	రు. 200/-	రు. 300/-
6. విశ్వాన్వేషణ	246	రు. 250/-	రు. 350/-
7. జీవమంటే ఏమిటి?	203	రు. 200/-	రు. 300/-
8. మతజాడ్యాల మచ్చుతునకలు	277	రు. 250/-	రు. 350/-
9. ఆదిశంకరాచార్య : వ్యక్తిత్వం-తత్వం	172	రు. 200/-	-
10. మనుధర్మాల కౌటిల్యం	250	రు. 300/-	రు. 400/-
11. శాస్త్రం-అశాస్త్రం	227	రు. 250/-	రు. 350/-
12. హ్యూమనిస్టు సమీక్షలు	154	రు. 150/-	రు. 250/-
13. సమకాలీనాలు - సార్వకాలికాలు (1వ భాగం)	284	రు. 300/-	రు. 400/-
14. సమకాలీనాలు - సార్వకాలికాలు (2వ భాగం)	410	రు. 400/-	రు. 500/-
15. హేతువాది ప్రశ్నోత్తరాలు	236	రు. 250/-	రు. 350/-
16. హేతువాద హ్యూమనిస్టు అన్వయాలు - స్పందన - ప్రతిస్పందనలు - 1	252	రు. 250/-	రు. 350/-
17. హేతువాద హ్యూమనిస్టు అన్వయాలు - స్పందన - ప్రతిస్పందనలు - 2	252	రు. 250/-	రు. 350/-
18. ఎం.ఎన్.రాయ్ - భారత కమ్యూనిజం	600	రు. 250/-	రు. 350/-
19. స్వామినేని - త్రిపురనేని	356	రు. 350/-	రు. 450/-
20. నేనూ - నా రచనా వ్యాసంగం	156	రు. 150/-	
21. అడుగుజాడలు	116	రు. 120/-	రు. 200/-
22. మనం ఏమి చేయాలి ? కళ-శాస్త్రం-తత్వం-హేతువాదం	214	రు. 250/-	రు. 350/-
23. వాస్తువు శాస్త్రమా?	146	రు. 150/-	

English Version of Ravipudi Writings

1. Rationalism : Part-I	312	రు. 300/-	రు. 400/-
Rationalism : Part-II	289	రు. 300/-	రు. 400/-
Rationalism : Part-III	264	రు. 300/-	రు. 400/-
2. Marxism	384	రు. 400/-	రు. 500/-
3. Aadisankaracharya	196	రు. 300/-	రు.400/-
4. New Humanist Theses	96	రు. 100/-	రు.150/-
5. Atheism Vs. Nihilism	208	రు. 200/-	
6. What Shall We Do ?	120	రు. 120/-	
7. Rationalist Outlook	120	రు. 120/-	
8. Rationalist Thought Process	120	రు. 150/-	

హేతువాది వ్యాసవాణి
హేమా పబ్లికేషన్స్, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లు

1.	సహేతుక యోచన	రావిపూడి వెంకటాద్రి	75
2.	రామాయణంలో లుకలుకలు	జాస్తి రామస్వామి	75
3.	గీతా దర్శనం	చేగిరెడ్డి చంద్రశేఖరరెడ్డి	75
4.	మతంపై రావిపూడి రచనల ఒరవడి	ఊట్ల రంగనాయకులు	75
5.	కార్యకారణత-హేతువాదం	రావిపూడి వెంకటాద్రి	75
6.	ఇవి కథలు కావు	రావిపూడి వెంకటాద్రి	50
7.	ఇస్లాం ఒక అంచనా	రావిపూడి వెంకటాద్రి	50
8.	బైబిలు సృష్టివాదం	రావిపూడి వెంకటాద్రి	50
9.	ఐన్‌స్టీన్-మతం-దైవం	రావిపూడి వెంకటాద్రి	50
10.	పరస్వామ్యం-ప్రజాస్వామ్యం	రావిపూడి వెంకటాద్రి	100
11.	విశ్వదాభిరామ వినురవేమ	సంకలనం : రావిపూడి	50
12.	హేతువాద దృక్పథం	తోటకూర ప్రభాకరరావు	75
13.	ఆలోచనలు-అనులోచనలు	రావిపూడి వెంకటాద్రి	120
14.	ముఖాముఖి	రావిపూడి, బి.సాంబశివరావు	100
15.	అర్థాలు-అపార్థాలు	రావిపూడి వెంకటాద్రి	120
16.	హేతువాద మానవవాద తాత్విక భావనలు	షేక్ బాబు	150
17.	యోగం భోగానికా? రోగానికా?	కుర్రా హనుమంతరావు	90
18.	హేతువాదం-మానవవాదం	మేడూరి సత్యనారాయణ	150
19.	మతతత్వం	మేడూరి సత్యనారాయణ	80
20.	బౌద్ధం-హేతువాదం-మానవవాదం	సంకలనం : రావిపూడి	120
21.	లౌకికవాదం-భిన్న దృక్పథాలు	కుర్రా హనుమంతరావు	100
22.	వైజ్ఞానిక భావాలు	మేడూరి సత్యనారాయణ	120
23.	జీవోత్పత్తి-జీవ పరిణామం	మేడూరి సత్యనారాయణ	90
24.	నా కవిరాజు	రావిపూడి వెంకటాద్రి	
25.	నర హంతకులు	ఎన్. ఇన్నయ్య	50
26.	మహామనీషి-యం.యన్.రాయ్	రావిపూడి వెంకటాద్రి	60
27.	భవిష్య మానవుడు	మేడూరి సత్యనారాయణ	60
28.	మానవవాద భావాలు (అనువాదం)	మేడూరి సత్యనారాయణ	80
29.	హేతువాద భావాలు	మేడూరి సత్యనారాయణ	90
30.	రావిపూడితో ముఖాముఖి	రావిపూడి వెంకటాద్రి	150
31.	హేతువాద మానవవాదాలు-వాటి పరివ్యాప్తి	కుర్రా హనుమంతరావు	150
32.	వివక్షాపూరిత స్మృతులు	మేడూరి సత్యనారాయణ	90
33.	సహేతుక ఆలోచనలు - అహేతుక వ్యాఖ్యానాలు	రావిపూడి వెంకటాద్రి	200
34.	వింతలూ-విడ్డూరాలు	రావిపూడి వెంకటాద్రి	120
35.	వెంకటాద్రి శతకం	చేగిరెడ్డి చంద్రశేఖరరెడ్డి	50
36.	ప్రజాస్వామ్యం-రాజకీయాలు	కుర్రా హనుమంతరావు	200

37.	శాస్త్రం–తత్వం : యం.యన్.రాయ్	అనువాదం : గుమ్మా వీరన్న	200
38.	కాల్పనిక గీత	మేడూరి సత్యనారాయణ	70
39.	వైజ్ఞానిక విప్లవం– తాత్విక ఫలితాలు	మేడూరి సత్యనారాయణ	70
40.	ఏది సత్యం ? ఏది అసత్యం	రావిపూడి వెంకటాద్రి	70
41.	హేతువాద శతకం	చేగిరెడ్డి చంద్రశేఖరరెడ్డి	40
42.	భారతదేశంలో బౌద్ధ నిర్మూలన	అను : గుమ్మా వీరన్న ఆంగ్లం : దొప్పలపూడి సత్యనారాయణ	120
44.	నా విద్య–నా బోధన–నా ఉద్యమం	మేడూరి సత్యనారాయణ	100
45.	లాక్‌డౌన్‌లో నా భావాలు	మేడూరి సత్యనారాయణ	100
46.	రాడికల్ హ్యూమనిస్ట్ భావాలు	మేడూరి సత్యనారాయణ	150
47.	హ్యూమనిస్ట్ తత్వమూలాలు : రాడికల్ హ్యూమనిజం	మేడూరి సత్యనారాయణ	90
48.	రావిపూడి వెంకటాద్రి–జీవితం–తత్వం	మేడూరి సత్యనారాయణ	150
49.	లోకాయిత చార్వాకం	రావిపూడి వెంకటాద్రి	80
50.	ప్రసిద్ధ సంస్కర్తలు	రావిపూడి వెంకటాద్రి	
51.	నియంతృత్వం–స్వేచ్ఛ	మేడూరి సత్యనారాయణ	100
52.	సెక్యులరిజం–ప్రజాస్వామ్యం	మేడూరి సత్యనారాయణ	100
53.	రావిపూడి రచనల సమీక్షలు	మేడూరి సత్యనారాయణ	150
54.	విశ్వ పరిణామంలో మానవ ఆవిర్భావం – సింధూ నాగరికత	గుమ్మా వీరన్న	20
55.	వేదాలు – వేద వాఙ్మయం	గుమ్మా వీరన్న	20
56.	యం.యన్.రాయ్ (అనువాదం)	మూలం : ఎన్.ఇన్నయ్య అనువాదం : మేడూరి	50
57.	ఉపనిషత్తులు	గుమ్మా వీరన్న	20
58.	భావ విప్లవం – స్వేచ్ఛ	మేడూరి సత్యనారాయణ	100
59.	వైజ్ఞానిక దృక్పథం–సత్యాన్వేషణ	మేడూరి సత్యనారాయణ	120
60.	40 సంవత్సరాల 'హేతువాది'	మేడూరి సత్యనారాయణ	40
61.	అర్ధనారీశ్వర బహుపరాక్	సమీక్ష : రావిపూడి మూలం : టాల్‌బ్రూక్	10
62.	మరపురాని ముచ్చట్లు	రావిపూడి వెంకటాద్రి	80
63.	హేతుత్వం–మతతత్వం	రావిపూడి వెంకటాద్రి	50
64.	జీవోత్పత్తి–జీవపరిణామం–మానవ పరిణామం	మేడూరి సత్యనారాయణ	300
65.	వైజ్ఞానిక ప్రయోగాలు	మేడూరి సత్యనారాయణ	70
66.	మానవవాదం–రాజకీయాలు–భవిష్యత్తు	మేడూరి సత్యనారాయణ	100
67.	హేతువాద మానవవాద ఉద్యమ మార్గదర్శి రావిపూడి	మేడూరి సత్యనారాయణ	50
68.	చార్వాకం–జైనం	గుమ్మా వీరన్న	20
69.	బౌద్ధం	గుమ్మా వీరన్న	80
70.	సందేహాలు–సమాధానాలు	మేడూరి సత్యనారాయణ	120

71.	మానవుడు–మానవత్వం	మేడూరి సత్యనారాయణ	100
72.	హేతువాదం–భౌతిక వాస్తవిక వాదం–మానవవాదం	మేడూరి సత్యనారాయణ	80
73.	హేతువాదం టు మానవవాదం	మేడూరి సత్యనారాయణ	80
74.	రావిపూడి వెంకటాద్రి : భావాలు – ప్రభావాలు	మేడూరి సత్యనారాయణ	100
75.	వైజ్ఞానిక హేతువాద దృక్పథం	మేడూరి సత్యనారాయణ	80
76.	హేతువాద మానవవాద ఉద్యమం	మేడూరి సత్యనారాయణ	80
77.	నా రచనలు	మేడూరి సత్యనారాయణ	90
78.	సత్యాన్వేషణ–ఏమిటి, ఎలా, ఎందుకు	రావిపూడి వెంకటాద్రి	90
79.	మానవ విజయం	మేడూరి సత్యనారాయణ	90
80.	భారతీయ తత్వ దర్శనం – దర్శనాలు	డా॥ గుమ్మా వీరన్న	50
81.	ప్రస్తుత రాజకీయాలు–మానవవాదం	మేడూరి సత్యనారాయణ	50
82.	విశ్వం–ఏమిటి?ఎలా?ఎందుకు?	మేడూరి సత్యనారాయణ	100
83.	జీవపరిణామ వింతలు – విడ్డూరాలు	మేడూరి సత్యనారాయణ	50
84.	వైజ్ఞానిక దృక్పథం	మేడూరి సత్యనారాయణ	50
90.	పిల్లల పెంపకం	మేడూరి సత్యనారాయణ	80
91.	స్వేచ్ఛకోసం	మేడూరి సత్యనారాయణ	90
92.	నా స్పందనలు	మేడూరి సత్యనారాయణ	80
93.	నగరాల చరిత్రలు	మేడూరి సత్యనారాయణ	60
94.	మూఢవిశ్వాసాలు–హేతువాదం	అడియాల శంకర్	120
95.	మతం – హేతువాదం	అడియాల శంకర్	120
96.	హేతువాద, మానవవాద తత్వవేత్త	డా॥ గుమ్మా వీరన్న	50

హేమా పబ్లికేషన్స్ – ఇతర ప్రచురణలు

1. రావిపూడి వెంకటాద్రి – హేతువాదం, మానవవాదాలు – గుమ్మా వీరన్న — 400/–
2. భారత హేతువాద మానవవాద ఉద్యమ చరిత్ర ప్రథమ భాగం – మేడూరి సత్యనారాయణ — 500/–
3. భారత హేతువాద మానవవాద ఉద్యమ చరిత్ర ద్వితీయ భాగం – మేడూరి సత్యనారాయణ — 600/–
4. రావిపూడి రచనల సంపుటాలు సమీక్షలు ప్రథమ భాగం – గుమ్మా వీరన్న — 200/–
5. రావిపూడి రచనల సంపుటాలు సమీక్షలు ద్వితీయ భాగం – గుమ్మా వీరన్న — 200/–
6. Rationalism-Humanism — Meduri Satyanarayana — 100/-
7. M.N.Roy-Radical Humanism — Meduri Satyanarayana — 100/-
8. An Introduction to the writings of Ravipudi Venkatadri — Meduri Satyanarayana — 50/-

పుస్తకాల కొరకు సంప్రదించవలసిన అడ్రసు
మేడూరి సత్యనారాయణ, C/o. రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్,
ఇంకొల్లు – 523 167, బాపట్ల జిల్లా, ఫోన్ నెం. 98499 35117

హేమా పబ్లికేషన్స్, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లు
మేడూరి సత్యనారాయణ రచనలు

1.	హేతువాదం – మానవవాదం	–	150/–
2.	మతతత్వం	–	80/–
3.	వైజ్ఞానిక భావాలు	–	120/–
4.	జీవోత్పత్తి–జీవపరిణామం	–	90/–
5.	భవిష్య మానవుడు	–	60/–
6.	మానవవాద భావాలు (అనువాదం)	–	80/–
7.	హేతువాద భావాలు	–	90/–
8.	వివక్షాపూరిత స్మృతులు	–	90/–
9.	భావవిప్లవ యోధులు	–	70/–
10.	కాల్పనిక గీత	–	70/–
11.	వైజ్ఞానిక విప్లవం – తాత్విక ఫలితాలు	–	70/–
12.	భారత హేతువాద మానవవాద ఉద్యమ చరిత్ర : ప్రథమ భాగం	–	500/–
13.	భారత హేతువాద మానవవాద ఉద్యమ చరిత్ర : ద్వితీయ భాగం	–	600/–
14.	లాక్‌డౌన్‌లో నా భావాలు	–	90/–
15.	నా విద్య, నా బోధన, నా ఉద్యమం	–	90/–
16.	రాడికల్ హ్యూమనిస్ట్ భావాలు	–	150/–
17.	హ్యూమనిస్ట్ తత్వమూలాలు – రాడికల్ హ్యూమనిజం	–	120/–
18.	రావిపూడి వెంకటాద్రి – జీవితం – తత్వం	–	150/–
19.	మానవ విజయం	–	50/–
20.	నియంతృత్వం – స్వేచ్ఛ	–	100/–
21.	సెక్యులరిజం – ప్రజాస్వామ్యం	–	80/–
22.	రావిపూడి రచనల సమీక్షలు	–	150/–
23.	యం.యన్.రాయ్ (అనువాదం)	–	100/–
24.	40 సంవత్సరాల 'హేతువాది'	–	40/–
25.	భావవిప్లవం – స్వేచ్ఛ	–	120/–
26.	వైజ్ఞానిక దృక్పథం – సత్యాన్వేషణ	–	120/–
27.	జీవోత్పత్తి–జీవపరిణామం–మానవ పరిణామం	–	300/–
28.	మానవవాదం–రాజకీయాలు–మానవ భవిష్యత్తు	–	80/–
29.	వైజ్ఞానిక ప్రయోగాలు	–	60/–
30.	హేతువాద మానవవాద ఉద్యమ మార్గదర్శి, రావిపూడి వెంకటాద్రి	–	30/–
31.	సందేహాలు–సమాధానాలు	–	120/–
32.	మానవుడు–మానవత్వం	–	100/–

33.	హేతువాదం–భౌతిక వాస్తవికవాదం–మానవవాదం	–	120/–
34.	హేతువాదం టు మానవవాదం	–	120/–
35.	రావిపూడి వెంకటాద్రి : భావాలు–ప్రభావాలు	–	150/–
36.	వైజ్ఞానిక హేతువాద దృక్పథం	–	80/–
37.	హేతువాద మానవవాద ఉద్యమం	–	100/–
38.	నా రచనలు	–	100/–
39.	ఆలోచన–అనులోచన	–	120/–
40.	దింటెనపాడు గ్రామచరిత్ర	–	200/–
41.	జీవపరిణామ వింతలు–విడ్డూరాలు	–	100/–
42.	భావ విప్లవం	–	100/–
43.	హేతువాద మానవవాద ఉద్యమంలో....	–	100/–
44.	వైజ్ఞానిక దృక్పథం	–	50/–
45.	మానవుడు – జీవన విధానం	–	100/–
46.	విద్య : అనుభవాలు – భావాలు	–	100/–
47.	పిల్లల పెంపకం	–	60/–
48.	విశ్వం–ఏమిటి, ఎలా, ఎందుకు?	–	100/–
49.	నగరాల చరిత్రలు	–	100/–
50.	ప్రస్తుత రాజకీయాలు–మానవవాదం	–	50/–
51.	ఇంకొల్లు చరిత్ర	–	200/–
52.	నా స్పందనలు	–	120/–
53.	ప్రకతి నియమబద్ధత	–	120/–
54.	సాంఘిక సమస్యలు – హేతువాదం	–	80/–
55.	బౌద్ధం – హేతువాద మానవవాద ఉద్యమం	–	80/–
56.	స్వేచ్ఛకోసం	–	90/–
56.	Rationalism-Humanism	–	120/–
57.	An Introduction to the writings of Ravipudi Venkatadri	–	50/–
58.	M.N.Roy - Radical Humanism	–	100/–